RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్
సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

## ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కేసీఆర్‌ది

**మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, ఏప్రిల్** : బీఆర్ఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కేసీఆర్‌దని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్ నేతలకు ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కార్మికులతో సామరస్య పూర్వంకంగా చర్చలు జరిపి, సమస్యలను పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమని పేర్కొన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. '2028లో మెజార్టీ మైనారిటీ మెంబర్స్‌కి టికెట్స్ ఇస్తాం. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలి. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మకమైన పార్టీ. అమలు కానీ హామీలు ఇచ్చి మోదీ అధికారంలోకి వచ్చారు. అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగిపోయాయి. మోదీ ప్రభుత్వంలో పేదవారు పేదవారిగానే ఉన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమూలంగా చదివారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగుతోంది. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి.. మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని ఇర్ఫాన్ అలీకి సూచించాం' అని తెలిపారు.


### రిపోర్టర్లు కావలెను

ఈ క్రింది పోస్టులకు అనుభవజ్ఞులు కావలెను

సబ్ ఎడిటర్లు - 02
బ్యూరో చీఫ్ (ఉమ్మడి వరంగల్ జిల్లా) - 01
స్టాఫ్ రిపోర్టర్లు - 06 (జనగాం, మానుకోట, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ)
అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ - 01
యాడ్ ఆఫీసర్స్ - 02
సర్క్యూలేషన్ ఆఫీసర్ - 01
అనుభవాన్ని బట్టి వేతనం ఇవ్వబడును.

ఇంకెందుకు ఆలస్యం...
9347332442, 8096677136 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి | ఎడిటర్: బాదావత్ బాలాజి | సంపుటి :04 | సంచిక :30 | ఆదివారం 26 ఏప్రిల్ 2026 | పేజీలు -8 | వెల రూ 5-00

# 3.50 కోట్ల మందికి అమ్మనై పాలన అందిస్తా...




### కేసీఆర్ ఆత్మలేని మరబొమ్మ.. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో బందీ...
### బి ఆర్ ఎస్ ఆత్మస్థైర్యం కోల్పోయింది..
### బీజేపీ ఎంపీలు బానిసలు
### రేవంత్ రెడ్డి కర్కోటకుడు, నియంత..
### ఆయన సర్కార్‌ను తరిమేసేందుకు పాంచజన్యం పూరిస్తున్నా:
### సభ లో పార్టీ లపై రెచ్చి పోయిన తెలంగాణ శివంగి కవిత ...
### మునీరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ ఆవిర్భావం..

**హైదరాబాద్ ప్రతినిధి, అక్షర సవాల్:**అమ్మనై తెలంగాణ ప్రజలకు పరిపాలన అందిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం (అద్వయ కన్వెన్షన్)లో శనివారం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీని కవిత అధికారికంగా ప్రకటించారు. 40 వేల మంది కార్యకర్తల కోలాహలం మధ్య పసుపు, నీలం, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. సౌభాగ్యానికి పసుపు, బడుగు వర్గాల వికాసానికి నీలం, పాడిపంటలకు ఆకుపచ్చ ప్రతీకగా జెండాను తీర్చిదిద్దారు.

**"అమ్మనై పాలిస్తా"**

"తెలంగాణలో 3.50 కోట్ల మందికి అమ్మనై పాలన అందిస్తా. తల్లి జేబు చూడదు, కడుపు చూస్తుంది. అమ్మతనంతో పాలన చేస్తేనే




బిడ్డల కష్టం తెలుస్తుంది. మరో రెండేళ్లలో అధికారంలోకి వస్తాం"



అని కవిత ధీమా వ్యక్తం చేశారు.



పాంచజన్యం - ఐదు హామీలు: - మిగతా5లో

## ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ఏప్రిల్ 25** : ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని ఉద్ఘాటించారు.



**మిగిలిన సమస్యలను పరిష్కరిస్తాం..**

అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై -- మిగతా5లో

## భూముల విలువల సవరణ



**హైదరాబాద్, ఏప్రిల్ 25:**తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను మే మొదటి వారం నుంచి సవరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల ఉపసంఘం దీనిపై అధికారులకు దిశానిర్దేశం చేసింది. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య చైనా తరహా పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు సానుకూలత వ్యక్తం చేయడంతో పాటు 'హిల్ట్' విధానం ద్వారా పారదర్శక పద్ధతిలో భూ వినియోగ మార్పిడి చేపడతామని స్పష్టం చేసింది. పారిశ్రామికవేత్తల సూచనల మేరకు రాయితీలు, కొత్త జోన్ల కేటాయింపుపై ప్రభుత్వం దృష్టి సారించింది.తెలంగాణలో ఆదాయ వనరుల పెంపుదల, పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం దూకుడు పెంచింది. మే మొదటి వారం నుంచి సవరించిన భూముల మార్కెట్ విలువలను అమలులోకి తీసుకురావాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను 'ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం' ఆదేశించింది. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులతో పాటు పారిశ్రామిక ఎస్టేట్ల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తూనే.. భూ విలువల సవరణ ద్వారా ఖజానాకు అదనపు ఆదాయాన్ని చేకూర్చడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం చెబుతోంది. పారిశ్రామిక రంగానికి సంబంధించి అనేక వినూత్న ప్రతిపాదనలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ఉన్న ప్రాంతాలను చైనా తరహాలో ప్రత్యేక పారిశ్రామిక పార్కులుగా అభివృద్ధి చేయాలని పారిశ్రామికవేత్తలు కోరగా.. ప్రభుత్వం - మిగతా5లో

## అజార్, కోదండరామ్ లకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మాజీ టీమిండియా క్రికెటర్ అజారుద్దీన్, ఎం. కోదండరాం ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో అజారుద్దీన్, కోదండరాం ఇద్దరూ మండలికి వెళ్లడం ఖరారైంది. గత ఏడాది ఆగస్ట్ 30న ఈ ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమించాలని తెలంగాణ కేబినెట్ తీర్మానం చేసి గవర్నర్‌కు పంపింది. అయితే అప్పటి నుంచి ఈ ఫైల్ పెండింగ్‌లోనే ఉంది.ఇప్పుడు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పరిస్థితి మారింది. ముఖ్యంగా అజారుద్దీన్ మంత్రి పదవి.. ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపైనే ఆధారపడి



ఉండటంతో తాజా నిర్ణయంతో ఆయన మంత్రిగా కొనసాగడం స్పష్టమైంది.

**స్వయంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

తెలంగాణ కేబినెట్‌లో మంత్రిగా ఉన్న అజారుద్దీన్.. పదవిలో కొనసాగాలంటే ఏప్రిల్ 30 లోపు శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వడం తప్పనిసరి.. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వారు ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యత్వం పొందాల్సి ఉంది.. ఒకవేళ ఏప్రిల్ 30 లోపు గవర్నర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోతే అజారుద్దీన్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఇంతకాలం గవర్నర్ కోటాలో పెండింగ్ లో ఉన్న అజారుద్దీన్, కోదండరాం పేర్లను పరిశీలించాలని.. గ్రీన్ సిగ్నన్ ఇవ్వాలని.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలోనే.. వారి అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదించారు.

## ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

**మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ**

**పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ**

**పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర పర్యటన ఖరారైంది. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన తెలంగాణకు వస్తారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఎంఎంటీఎస్ ఫేజ్-2ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌ను జాతికి అంకితం చేసే అవకాశముంది. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేసే అవకాశముంది. కాగా, మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారా లేదా తెలియాల్సి ఉంది.

# సంపాదకీయం

## బీజేపీకి రాహుల్ బలం

జాతీయ రాజకీయాల్లో శతాబ్ద కాలం పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుత మోదీ శకాన్ని ఎదుర్కోవడంలో అనుసరిస్తున్న వ్యూహాలు ఆ పార్టీని మరింత ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న రాజకీయ ఎత్తుగడలను దీటుగా ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమవుతోంది. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా, దానికి నిర్మాణాత్మకమైన ప్రత్యామ్నాయాన్ని చూపాల్సింది పోయి.. గుడ్డిగా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మోదీ పరిపాలనపై చర్చించకుండా కేవలం ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ప్రతికూలత పెరుగుతోంది. "గతంలో 'మౌత్ కా సౌదాగర్' నుంచి మొన్నటి 'చౌకీదార్ చోర్ హై' వరకు, ఇప్పుడు ప్రధానిని 'టెర్రరిస్టు' అంటూ సంబోధించే స్థాయికి కాంగ్రెస్ నేతలు దిగజారడం ఆ పార్టీకే నష్టం చేకూరుస్తోంది. ఒక దేశ ప్రధానిని అప్రజాస్వామిక పదజాలంతో దూషించిన ప్రతిసారీ మోదీ దానిని అస్త్రంగా మార్చుకుని ప్రజాక్షేత్రంలో సానుభూతి పొందుతున్నారు. కాంగ్రెస్ ఉక్రోశం నుంచి పుట్టుకొస్తున్న ఇటువంటి వ్యాఖ్యలు రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వాన్ని మరింత బలహీనంగా చూపిస్తున్నాయి. జాతీయ భావాలు బలంగా ఉన్న ఈ రోజుల్లో, ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడం సామాన్య ఓటర్లకు మింగుడుపడటం లేదు.కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఏ సిద్ధాంతంపై నడుస్తోంది? ఏ వర్గాల కోసం పోరాడుతోంది? అనే విషయంలో ప్రజలకే కాదు, ఆ పార్టీ శ్రేణులకు కూడా స్పష్టత లేదు. బీజేపీ హిందుత్వ కార్డును ఎదుర్కోవడానికి సాఫ్ట్ హిందుత్వ ను అనుసరించాలా లేక సెక్యులరిజం వైపు ఉండాలా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం కుప్పకూలుతున్నా, అగ్ర నాయకత్వం కేవలం ఢిల్లీలో కూర్చుని సోషల్ మీడియా వార్లకే పరిమితమవుతోంది. ఈ చేతకాని రాజకీయాల వల్ల రాహుల్ గాంధీ ఇమేజ్ బిల్డప్ అవ్వడం కంటే, మరింత చులకన అవుతోంది.జాతీయ స్థాయిలో బీజేపీకి ప్రత్యామ్నాయంగా నిలబడాల్సిన కాంగ్రెస్, రోజురోజుకూ ప్రాంతీయ పార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే స్థితికి చేరుకుంది. 2029 సార్వత్రిక ఎన్నికల ముందు మహిళా రిజర్వేషన్ బిల్లుతో సహా లోక్‌సభ సీట్లను పెంచాలనే బీజేపీ కలకు బ్రేక్ పడింది. లోక్‌సభలో శుక్రవారం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. దీంతో మహిళా బిల్లుతో సహా మరో బిల్లును కేంద్రం ఉపసంహరించుకుంది. 2/3 వంతు మద్దతును ఎన్డీయే ప్రభుత్వం కూడగట్టలేకపోయింది. బయట నుంచి చూస్తే ఇది బీజేపీకి ఘోర పరాజయంగా కనిపించవచ్చు, కానీ రాజకీయంగా ఇది బీజేపీకి విజయమే అని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ మొత్తం ఎపిసోడ్‌లో "ఓడిపోయి బీజేపీ గెలిచింది. గెలిచి కాంగ్రెస్ ఓడిపోయింది" అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. లోక్‌సభలో బిల్లుకు వ్యతిరేకంగా ఓట్లు పడిన తర్వాత, కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ.. ఒక చారిత్రాత్మక బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని విమర్శించారు. మహిళా బిల్లును అడ్డుకున్నారని మండిపడ్డారు. అయితే, తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.బీజేపీకి సంఖ్యా బలం లేదని ముందే తెలుసు. కానీ ప్రతిపక్షాల నుంచి మద్దతు వస్తుందని ఊహించారు. ఒక వేళ ఓడిపోతే ప్లాన్–బికి కూడా బీజేపీ సిద్ధంగా ఉంది. ఇప్పుడు గెలిచినా, ఓడినా క్రెడిట్ మొత్తం బీజేపీ ఖాతాలోకే వెళ్లినట్లయింది. "మహిళా రిజర్వేషన్లకు ప్రతిపక్షాలు, కాంగ్రెస్ వ్యతిరేకం" అని బీజేపీ ఒక రాజకీయ నినాదాన్ని సృష్టించబోతోంది. పశ్చిమబెంగాల్, తమిళనాడు ఎన్నికల ముందు ఇది ఎంతో కొంత ప్రభావం చూపించే అంశంగా మారింది. గురువారం లోక్‌సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఈ బిల్లును వ్యతిరేకించే వారిని దేశంలో మహిళలు క్షమించరని చెప్పారు.ఇక ఇప్పటి నుంచి ప్రతిపక్షాలను ముఖ్యంగా కాంగ్రెస్‌పై బీజేపీ విరుచుకుపడుతుంది. కాంగ్రెస్, ఇండీ కూటమి బిల్లుకు వ్యతిరేకమనే ఒక వాదనను ప్రజల్లోకి తీసుకెళుంది. 2010లో మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించి సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీలు రాజకీయంగా కొంత కాలం దెబ్బతిన్నాయి. 2010లో అప్పటి మన్మోహన్ సింగ్ సర్కార్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును తీసుకువచ్చింది. ఎస్పీ అధినేత ములాయం సింగ్ యాదవ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌లు వ్యతిరేకించారు.ప్రతిపక్షాలు బీజేపీ ప్రవేశపెడుతున్న బిల్లులు రాజ్యాంగ వ్యతిరేకమని, దేశ రాజకీయ స్వరూపాన్ని మార్చే కుట్ర అని రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాదిస్తున్నారు. వీటన్నింటిని పక్కన పెట్టి బీజేపీ మాత్రం కాంగ్రెస్ మహిళా వ్యతిరేకమనే నేరెటివ్‌ను తయారు చేస్తుంది. మొత్తానికి బీజేపీ బిల్లుల విషయంలో ఓడిపోయినప్పటికీ, రాజకీయ వ్యూహాల్లో మాత్రం గెలిచిందని చెబుతున్నారు.

# కొత్త డీజీపీగా సీవీ ఆనంద్..

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**తెలంగాణకు కొత్త పోలీస్ బాస్ రానున్నారు. తదుపరి డీజీపీగా 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండటంతో.. యూపీఎస్సీ పంపిన ముగ్గురు సీనియర్ల జాబితాలో అత్యంత సీనియర్ అయిన ఆనంద్ వైపు ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. హోంశాఖలో ఇటీవల జరిగిన ఐపీఎస్ బదిలీలు కూడా ఈ మార్పును ధృవీకరిస్తున్నాయి. ఈ నెలాఖరులోగా దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.తెలంగాణకు కొత్త డీజీపీ రానున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ



ఆనంద్‌ను తదుపరి డీజీపీగా నియమించేందుకు ప్రభుత్వం దాదాపు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న శివధర్‌రెడ్డి ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్నారు. ఈ నేపథ్యంలో.. కొత్త డీజీపీ ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే ముగ్గురు అర్హులైన అధికారుల పేర్లతో కూడిన జాబితాను రాష్ట్రానికి పంపింది.యూపీఎస్సీ పంపిన ఆ జాబితాలో సీవీ ఆనంద్‌తో పాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా పేర్లు ఉన్నాయి. అయితే ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ -

- మిగతా5లో

# ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం...

**జనగణన తెలంగాణ డైరెక్టర్**

**తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామన్న తెలంగాణ డైరెక్టర్**

**ఒక భవనంలో ఉండే ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడి**

**2027 ఫిబ్రవరి నుంచి రెండో దశ జనగణన**

జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతి హోళికెరె జనాభా లెక్కల సేకరణ వివరాలను శనివారం మీడియాకు వివరించారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామని ఆమె వెల్లడించారు. ప్రతి నిర్మాణాన్ని లెక్కలోకి తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె, అద్దె భవనం ఇలా అన్నింటి గణన జరుగుతుందని వెల్లడించారు. అలాగే ఒక భవనం

- మిగతా5లో

## ఒరిజనల్ ఎప్పుడు ఒరిజనలే...

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**తెలంగాణలో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించిన నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని పేరు పెట్టడంపై బీఆర్ఎస్ పార్టీ వ్యంగ్యంగా స్పందించింది.ఈ మేరకు బీఆర్ఎస్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఓ సెటైరికల్ పోస్టు పెట్టింది. కోల్‌గేట్ టూత్‌పేస్ట్, బిస్లేరీ వాటర్ బాటిల్‌కు సంబంధించి ఒరిజినల్, నకిలీ ఉత్పత్తుల ఫొటోలను పక్కపక్కనే జోడించింది. దీనికి "ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే!" అనే క్యాప్షన్‌ను జత చేసింది.కవిత తన పార్టీకి టీఆర్ఎస్ అని పేరు పెట్టుకున్నప్పటికీ, తామే అసలైన పార్టీ అని బీఆర్ఎస్ ఈ పోస్టు ద్వారా పరోక్షంగా స్పష్టం చేసింది. తమ పార్టీ బ్రాండ్‌కే ప్రజల్లో ఆదరణ ఉంటుందని, కొత్తగా వచ్చిన పార్టీకి కాదని చెప్పకనే చెప్పింది. రాష్ట్రంలో అసలైన తెలంగాణ వాద పార్టీ తమదేనని చాటుకునే ప్రయత్నం చేసింది.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుంచి ఈ స్పందన వచ్చింది. దీంతో టీఆర్ఎస్ పేరు చుట్టూ తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.

# గందరగోళమన్న బీఆర్ఎస్- లైట్ అంటున్న బీజేపీ

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం సరికొత్త రాజకీయ పార్టీని ప్రకటించి సంచలనం సృష్టించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగిన భారీ ఆవిర్భావ సభలో తన పార్టీ పేరును 'తెలంగాణ రాష్ట్ర సేన' (౧=సా)గా ఆమె నామకరణం చేశారు. గతంలో తన తండ్రి కేసీఆర్ స్థాపించిన పార్టీ పేరునే (టీఆర్ఎస్) స్వల్ప మార్పుతో మళ్ళీ తెరపైకి తీసుకురావడం విశేషం.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ ఉద్యమంలో జాగృతి సంస్థ ద్వారా తాను పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. "వచ్చిన తెలంగాణ దారి తప్పింది. సామాజిక తెలంగాణ రథచక్రం విరిగిపోయింది. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కుటుంబంలో నేను భాగమైనందుకు కొన్ని విషయాల్లో, ముఖ్యంగా ఇసుక మాఫియా వంటి అంశాల్లో సిగ్గుపడుతున్నాను. కానీ, తెలంగాణ సాధించిన కుటుంబంలో ఉన్నందుకు గర్వపడుతున్నాను" అని ఆమె వ్యాఖ్యానించారు.

తమ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే ఐదు ప్రధాన అంశాలను 'పాంచజన్యం' పేరుతో ఐదు హామీలను కవిత ప్రకటించారు.

1. విద్య: ప్రైవేట్ పాఠశాలల్లోనూ ఉచిత విద్య.
2. వైద్యం: ఏ ఆస్పత్రిలోనైనా ఉచిత వైద్య సేవలు.
3. వ్యవసాయం: రైతే రాజు నినాదాన్ని నిజం చేయడం.
4. ఉపాధి: యువతకు రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు. మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాల భర్తీతో పాటు, ఉద్యమకారుల

- మిగతా5లో

# సెంటిమెంట్ మళ్ళీ పురుడుపోసుకుంటుందా?

**కవిత పార్టీకి స్పేస్ ఉందా**

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక అంకం మొదలైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించారు. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి మూడు బలమైన శక్తులు ఉన్న చోట.. నాలుగో శక్తి గా కవిత ఏ మేరకు రాణిస్తారనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం త్రిముఖ పోటీ నెలకొంది. అధికారం కోల్పోయినా కేడర్ బలంగా ఉన్న బీఆర్ఎస్, అధికారంలో ఉన్న కాంగ్రెస్, పుంజుకుంటున్న బీజేపీ మధ్య రాజకీయ యుద్ధం నడుస్తోంది. ఈ దశలో కవిత కొత్త పార్టీని ప్రకటించడం సాహసోపేతమైన నిర్ణయంగానే కనిపిస్తోంది. అయితే, తెలంగాణ రాజకీయాల్లో స్పేస్ ఎప్పుడూ ఉంటుంది. ముఖ్యంగా సెంటిమెంట్, ప్రాంతీయ ఆకాంక్షలు బలంగా ఉన్న గడ్డపై, గొంతు లేని వర్గాలకు , అసంతృప్త నేతలకు కవిత పార్టీ ఒక వేదికగా మారే అవకాశం ఉంది. ప్రత్యేకించి మహిళా సాధికారత, తెలంగాణ సంస్కృతిని అజెండాగా మార్చుకుంటే కొంత మేర ఓటు బ్యాంకును ఆకర్షించవచ్చు.కవిత నిర్ణయం అన్నిటికంటే ఎక్కువగా బీఆర్ఎస్ పార్టీనే ప్రభావితం చేయనుంది. కేసీఆర్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న నేతలు లేదా పార్టీలో ప్రాధాన్యత దక్కని సెకండ్ లైన్ లీడర్లు కవిత వైపు చూసే అవకాశం ఉంది. పార్టీ పేరులో తెలంగాణ ఉంటుంది. ఇది బీఆర్ఎస్ ఓటు బ్యాంకును చీల్చితే, అది పరోక్షంగా కాంగ్రెస్ , బీజేపీకి లాభం చేకూర్చవచ్చు. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత ఆమె తీసుకుంటున్న ఈ అడుగు, తెలంగాణలో ఒక కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలకవచ్చు. కవిత తన తాజా వ్యాఖ్యల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. తెలంగాణలో జనాభా పరంగా పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ సామాజిక వర్గాలను తన వైపు తిప్పుకోవడం ద్వారా బలమైన పునాది వేయాలని ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీలు కూడా బీసీ మంత్రాన్ని జపిస్తున్న తరుణంలో, కవిత తెలంగాణ బిడ్డ గా వారి ఆకాంక్షలను ఏ మేరకు నెరవేరుస్తారనేది కీలకం. ఆమె పార్టీలో చేరబోతున్న మేధావులు, ఉద్యమకారుల జాబితాను బట్టి ఈ పార్టీ గమ్యం దిశానిర్దేశం అవుతుంది.తెలంగాణ జాగృతి ద్వారా దశాబ్ద కాలంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కవితకు క్షేత్రస్థాయిలో ఒక నెట్‌వర్క్ ఉంది. ఉద్యమ సమయంలో పనిచేసిన వారు, ప్రస్తుతం రాజకీయంగా అవకాశాలు లేని వారు ఆమె వెంట నడిచే అవకాశం ఉంది. ఒకవేళ ఆమె బలమైన అభ్యర్థులను నిలబెట్టి, ఒక పది నుంచి పదిహేను శాతం ఓట్లు సాధించగలిగితే.. రాష్ట్రంలో ఏ పార్టీ అయినా ప్రభుత్వ ఏర్పాటుకు ఆమె మద్దతు కోరాల్సిన పరిస్థితి వస్తుంది. అంటే కింగ్ మేకర్ గా ఎదిగే అవకాశం ఆమెకు ఉంటుంది తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు త్రిముఖ పోటీ నుంచి చతుర్ముఖ పోటీ వైపు మళ్లుతున్నాయి. ఈ మార్పు తెలంగాణ ఓటరు నాడిని ఎలా మారుస్తుందో వేచి చూడాలి. ముఖ్యంగా మహిళా నేత నేతృత్వంలో వస్తున్న మొదటి ప్రాంతీయ పార్టీగా ఇది ఏ మేరకు సక్సెస్ అవుతుందో త్వరలోనే క్లారిటీ వస్తుంది.

**టార్గెట్ క్లియర్**

సాధారణంగా కొత్త పార్టీలు అధికార పార్టీని విమర్శించడం ద్వారా ఉనికిని చాటుకుంటాయి. కానీ కవిత మాత్రం అధికార కాంగ్రెస్‌ను , దూకుడుగా ఉన్న బీజేపీని కాకుండా, బీఆర్ఎస్ మీదనే ఎక్కువ దృష్టి సారించారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు సిద్ధాంతపరంగా ఆమె వైపు వచ్చే అవకాశం లేదని, అలాగే బీజేపీ హిందూత్వ ఓటు బ్యాంకు తన దరి చేరదని ఆమెకు బాగా తెలుసు. అందుకే, గత పదేళ్లుగా బీఆర్ఎస్ వెన్నంటి ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకును, ఆ పార్టీ పట్ల అసంతృప్తిగా ఉన్న శ్రేణులను తన వైపు తిప్పుకోవడమే ఆమె సింగిల్ పాయింట్ అజెండా గా కనిపిస్తోంది.బీఆర్ఎస్ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో కవిత ఎంట్రీ ఆ పార్టీకి పెనుగండంగా మారేలా ఉంది. బీఆర్ఎస్ వైఫల్యాలను, ముఖ్యంగా మలి దశ తెలంగాణ ఉద్యమకారులకు జరిగిన అన్యాయాన్ని ఆమె పదే పదే ప్రస్తావిస్తుండటం యాదృచ్ఛికం కాదు. రేజరగబోయే ఆవిర్భావ సభలో కూడా ఆమె ప్రసంగం బీఆర్ఎస్ అధినాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకునే సాగే అవకాశం ఉంది. తండ్రి చాటు బిడ్డగా కాకుండా, తెలంగాణ ఆకాంక్షలను మోసే స్వతంత్ర గళంగా తనను తాను ఆవిష్కరించుకోవడం ద్వారా బీఆర్ఎస్ క్యాడర్‌లో చీలిక తీసుకురావడమే ఆమె అసలు ప్లాన్. రాజకీయాల్లో కేవలం సెంటిమెంట్‌తోనే ఓట్లు పడవని గుర్తించిన కవిత, క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బలహీనపడిన చోట తన పట్టును పెంచుకోవాలని చూస్తున్నారు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు చెల్లాచెదురైతే, అది కాంగ్రెస్‌కో లేదా బీజేపీకో వెళ్లకుండా తన కొత్త పార్టీ ఒక షెల్టర్ లాగా ఉపయోగపడాలని ఆమె ఆశిస్తున్నారు. ఈ వ్యూహం గనుక పారితే, బీఆర్ఎస్ ఉనికికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఒక రకంగా చెప్పాలంటే, బీఆర్ఎస్ పునాదుల మీదనే తన రాజకీయ సౌధాన్ని నిర్మించుకోవాలని కవిత గట్టి నిర్ణయానికి వచ్చారు.

రాజకీయాల్లో బంధుత్వాలు ఉండవు.. కేవలం బాధ్యతలే ఉంటాయి అనే సంకేతాన్ని కవిత ఇప్పటికే ఇచ్చారు. కేసీఆర్ అనుసరించిన కొన్ని విధానాలను ఆమె బహిరంగంగానే తప్పుపట్టడం ద్వారా, తాను బీఆర్ఎస్ బి–టీమ్ కాదనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించే ప్రయత్నం చేస్తున్నారు.

## ఫార్మసీ ఆఫీసర్లకు గౌరవం పెంచిన
# చారిత్రాత్మక నిర్ణయం

**వరంగల్‌లో ఘన వేడుకలు**

**వరంగల్, ఏప్రిల్ 25 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫార్మసీ ఆఫీసర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా అధ్యక్షుడు నార్ల వేణు అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డీఎంహెచ్ఓ డా. బి. సాంబ శివరావు కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం



జారీ చేసిన జి.ఓ.ఎంఎస్.నంబర్.71 ద్వారా ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా గుర్తించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల ఫార్మసీ ఆఫీసర్లకు సమాజంలో గౌరవం, గుర్తింపు మరింత పెరిగిందని, ఇది వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు. కందకట్ల శరత్ బాబు మాట్లాడుతూ, ఫార్మసీ ఆఫీసర్ హోదా సాధనలో సుదర్శన్ గౌడ్ నాయకత్వం కీలకమైందని ప్రశంసించారు. రాష్ట్ర స్థాయి నాయకత్వం ప్రభుత్వం, అధికారులను ఒప్పించి ఫార్మసీ క్యాడర్ గౌరవాన్ని సాధించిందని కొనియాడారు. అదేవిధంగా ఫార్మసీ ఆఫీసర్ హోదా కల్పనలో సహకరించిన ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డా. ప్రకాష్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, వరంగల్ జిల్లా కార్యదర్శి వొళ్యాల రాజేందర్, హన్మకొండ జిల్లా సెక్రటరీ గోపు సతీష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శైలజ, సాతూరి వెంకన్న, కోశాధికారి సృజన, శారద తదితరులు పాల్గొన్నారు.

## మక్కజొన్న చేనులో గుర్తుతెలియని యువకుడి శవం...

**గీసుగొండలో కలకలం**



**గీసుగొండ, ఏప్రిల్ 25 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కోనయమాకుల గ్రామ శివారులో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన శిరీష బాబురావు వ్యవసాయ భూమిలోని మక్కజొన్న చేనులో, వేప చెట్టు కింద ఈ మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయస్సు గల ఈ వ్యక్తి ఎరుపు రంగు ఫుల్ షర్ట్, తెలుపు బనియన్, నలుపు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జీన్స్ ప్యాంట్‌కు ఎరుపు బిళ్ళలు ఉండగా, గోధుమ రంగు బెల్ట్ ధరించి ఉన్నాడు. అదనంగా బ్లూ కలర్ డ్రాయర్ కూడా ఉన్నట్లు గుర్తించారు. మృతుడి మెడకు, కుడిచేతికి, నడుముకు ఎరుపు దారాలు ఉండటం గమనార్హం. అతని ఎత్తు సుమారు 5 అడుగులు 6 అంగుళాలు ఉండగా, వర్ణం చామనచాయగా ఉందని పోలీసులు వివరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మోర్చ్యూరీకి తరలించి భద్రపరిచారు. ఈ వ్యక్తి వివరాలు తెలిసిన వారు గీసుగొండ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సీఐ డి. విశ్వేశ్వర్ విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం విక్రయానికి రైతులకు ఊరట...

**జయగిరిలో ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**హసన్‌పర్తి, ఏప్రిల్ 25 అక్షర సవాల్:** హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో రైతులకు ఉపశమనం కలిగించే చర్యగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఐకేపీ (ఇందిర క్రాంతి పథకం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని నేరుగా మద్దతు ధరకు విక్రయించుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల ప్రయోజనాలను కాపాడుతున్నట్లు తెలిపారు. మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా రైతులు ప్రభుత్వ కేంద్రాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ధాన్యాన్ని శుభ్రంగా, నిర్దేశిత తేమ శాతానికి అనుగుణంగా సిద్ధం చేసి కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అలాగే అవసరమైన పత్రాలు--- పాస్‌బుక్, ఆధార్ తదితరాలు వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు పోతిరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్లపెల్లి





తిరుపతి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పూలక్క, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, ఐకేపీ గ్రామ ఇంచార్జి తోపెల రమ్య, తోపేల రమేష్,మాజీ సర్పంచ్ పిట్టల రామస్వామి, మరియు వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## దాహార్తికి చల్లని ఉపశమనం

**మనుగొండలో చలివేంద్రం ప్రారంభం**



**గీసుగొండ, ఏప్రిల్ 25 అక్షర సవాల్:** మనుగొండ గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చే దిశగా కీలక అడుగు పడింది. గ్రామంలోని పూలే విగ్రహం సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని హనుమాన్ కన్నె స్వాములు ఘనంగా ప్రారంభించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ చలివేంద్రం గ్రామ ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేర్ల శ్రావణ్, ఉప సర్పంచ్ సామ్రాజ్యం శంకర్‌తో పాటు వార్డ్ సభ్యులు రజనీకాంత్, తుప్పరి ఉదయ్ శంకర్ పాల్గొన్నారు. సీనియర్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం అందరికీ ఉపయోగపడాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎండ దాహానికి చల్లని మజ్జిగ..

**3 వేల మందికి మజ్జిగ సేవ**

**అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్**



**గీసుకొండ, ఏప్రిల్ 25 । అక్షర సవాల్:** ఎండలు మండిపోతున్న వేళ... దాహంతో అలమటిస్తున్న ప్రజలకు చల్లని ఊరటనిచ్చే సేవగా అల్లం బాల కిషోర్ రెడ్డి ఫౌండేషన్ ముందుకొచ్చింది. కొమ్మాల అంగడి ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత 'శీతల మజ్జిగ పంపిణీ దాహ నివారణ సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రియ నాయకుడు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఆలోచనతో ప్రారంభమైన ఈ సేవకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 3,000 మందికి పైగా రైతులు, పశువుల వ్యాపారులు, ప్రయాణికులకు ఉచితంగా చల్లని మజ్జిగ అందించి ఎండ వేడి నుంచి ఉపశమనం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, రాంపూర్ సర్పంచ్ రడం భరత్, నాయకుడు అల్లం మర్రెడ్డి స్వయంగా మజ్జిగ పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలతో మమేకమై సేవ చేయాలనే వారి సంకల్పం స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, దశ్రుతండ సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి, సూర్య తండా సర్పంచ్ బాణోతు రాఘవేంద్ర, మాజీ ఎంపీటీసీ బానోతు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేలోతు స్వామితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి శనివారం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచిందని స్థానికులు ప్రశంసించారు.

## మక్క రైతుల ఆవేదన...

**వంచనగిరిలో కొనుగోలు కేంద్రం కోసం ధర్నా**



**గీసుకొండ, ఏప్రిల్ 25 అక్షర సవాల్:** మక్క పంటకు సరైన మద్దతు ధర దక్కాలంటే వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని వంచనగిరి గ్రామ రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీసుకొండ మండలం వంచనగిరి గ్రామ సహకార సంఘం వద్ద శనివారం పెద్ద ఎత్తున రైతులు ధర్నాకు దిగారు. గ్రామ సర్పంచ్ కొమ్ముల కమల, బిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన సహకార సంఘం ద్వారా గతంలో పంట కొనుగోళ్లు జరిగాయని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం రెండు ఆరుమెట్టిక్ టన్నుల గోదాములు ఖాళీగా ఉన్నప్పటికీ మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం వల్ల రైతులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. దీంతో కొంతమంది రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు పంట అమ్ముకుని క్వింటాల్‌కు రూ.500 నుండి రూ.600 వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని తక్షణమే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకిడే పేరయ్య, బెంబెరీ రామారావు, తిరుపతి, బిక్షపతి, కుపాల భాస్కర్, అమీర్ శెట్టి రాజు, రంపిస తిరుపతి, జి. కృష్ణ, రంపిస రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సాగుతోనే రైతు భవిష్యత్...

**ఆరెపల్లిలో ఏరువాక సాగుబడి సందేశం**

**గీసుగొండ, ఏప్రిల్ 25 । అక్షర సవాల్:** రైతుల ఆర్థికాభివృద్ధికి శాస్త్రీయ సాగు విధానాలే మార్గమని నిపుణులు స్పష్టం చేశారు. మండలంలోని ఆరెపల్లి గ్రామంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన ఏరువాక సాగుబడి కార్యక్రమం రైతులకు అవగాహన కల్పించింది. గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి స్వప్న శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆత్మ (ఎటిఎంఎ) ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ నిర్మల ముఖ్య అతిథిగా హాజరై రైతులకు కీలక సూచనలు చేశారు. పంటలలో నత్రజని, భాస్వరం, పొటాష్‌లను సమతుల్యంగా వినియోగించడం ద్వారా దిగుబడులు పెరుగుతాయని ఆమె తెలిపారు. అనియంత్రితంగా వాడుతున్న రసాయన ఎరువుల వల్ల నేల నాణ్యత దెబ్బతింటోందని, భాస్వరాన్ని మొక్కలకు అందించడంలో పి.ఎస్.బి (ఫాస్ఫేట్ సాల్యుబలైజింగ్



బ్యాక్టీరియా) వంటి జీవ ఎరువులు కీలకమని వివరించారు. అలాగే ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటి జీవ శిలీంద్రనాశనాలు పంటలను తెగుళ్ల నుంచి రక్షిస్తాయని సూచించారు. మామునూర్ కేవీకే శాస్త్రవేత్త సౌమ్య మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి పంటల్లో అధిక రసాయనాల వాడకం వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చి ఎరువుల పంటలు (జీలుగ, పెసర) సాగు చేసి భూమిలో కలపడం ద్వారా సేంద్రియ కర్బనం పెరిగి భూసారం మెరుగవుతుందని తెలిపారు. ఉద్యాన అధికారి తిరుపతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు మండలంలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని, రైతులు ఈ పంటపై దృష్టి సారించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి పి. హరిప్రసాద్ బాబు రైతులకు '4:2:1 గోల్డెన్ రూల్'ను గుర్తుచేశారు. ఎరువుల వినియోగంలో 4 పాళ్లు నత్రజని, 2 పాళ్లు భాస్వరం, 1 పాలు పొటాష్ నిష్పత్తిని తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం నేషనల్ సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత కూరగాయల విత్తన కిట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "ప్లాస్టిక్‌కు చెక్... బట్ట సంచులతో మార్పు"

**పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిచిన ఆశ కార్యకర్త దంపతులు**

**గీసుగొండ, ఏప్రిల్ 25 । అక్షర సవాల్:** ప్లాస్టిక్ రహిత సమాజం లక్ష్యంగా గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామంలో ఓ దంపతులు చూపిస్తున్న చైతన్యం అందరికీ ఆదర్శంగా మారుతోంది. ఆశ కార్యకర్త బిల్ల రాధిక, ఆమె భర్త మహేష్ తమ వ్యక్తిగత జీవితాన్ని మించి సామాజిక బాధ్యతను ముందుకు తెచ్చి, గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. మహేష్ నిర్వహిస్తున్న కిరాణా, కూరగాయల దుకాణానికి వచ్చే వినియోగదారులు సాధారణంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను కోరుతుండగా, ఈ దంపతులు మాత్రం ఆ అలవాటుకే గుడ్‌బై చెప్పారు. ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ నష్టాలను గుర్తించి, తమ దుకాణంలో ప్లాస్టిక్ బ్యాగులను పూర్తిగా నిషేధించారు. దానికి బదులుగా, ప్రతి కస్టమర్‌కు ఉచితంగా బట్ట సంచులను అందిస్తూ కొత్త



మార్పుకు శ్రీకారం చుట్టారు. లాభాపేక్ష లేకుండా, స్వంత ఖర్చులతోనే ఈ క్లాత్ సంచులను తయారు చేయించి పంపిణీ చేయడం వారి ప్రత్యేకత. అంతేకాదు, గ్రామస్థుల్లో అవగాహన పెంచేందుకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి, ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే బట్ట సంచులు తీసుకురావాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా రాధిక దంపతులు మాట్లాడుతూ, "పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత. అందుకే మా దుకాణంలో ప్లాస్టిక్ బ్యాగులకు పూర్తిగా నో చెప్పాం. మా వంతు ప్రయత్నంగా బట్ట సంచులను ఉచితంగా అందిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను మానేసి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ దంపతుల సేవలను గుర్తించిన జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేసి, వారి కృషి మరింత మందికి ప్రేరణ కావాలని ఆకాంక్షించారు.

# మలేరియాపై ముమ్మర పోరు

**గీసుకొండలో అవగాహన ర్యాలీ!**

**గీసుకొండ, ఏప్రిల్ 25 । అక్షర సవాల్:** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజల్లో వ్యాధి నివారణపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది గ్రామంలో కీటక జనిత వ్యాధులు నమోదైన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి అవసరమైన చోట రక్త పరీక్షలు చేయాలని, ప్రజల్లో అవగాహన పెంచాలని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో యాంటీ లార్వా చర్యలు చేపట్టాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని, వ్యాధి




ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత కూడా పాటించాలన్నారు. గ్రామంలో గతంలో మలేరియా, డెంగ్యూ కేసులు నమోదైన నేపథ్యంలో స్థానిక సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితుల మెరుగుదలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శౌర్య శరణ్య, సూపర్వైజర్ కిరణ్ కుమార్, లక్ష్మీ బాయ్, హెల్త్ అసిస్టెంట్లు స్వరూప, లక్ష్మణ్, రఘు ప్రసాద్, శ్రీనివాస్, కల్పన, స్టాఫ్ నర్సులు శిరీష, మంజులతో పాటు ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా పని హక్కుల యాత్రకు డిబిఎఫ్ పిలుపు..

## మే డే నుంచి జూన్ 16 వరకు పోరాటం... కేంద్ర విధానాలపై శంకర్ తీవ్ర విమర్శలు

**హనుమకొండ, ఏప్రిల్ 25 అక్షర సవాల్:** పని హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా భారీ ఉద్యమానికి దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) శ్రీకారం చుట్టింది. మే 1 కార్మిక దినోత్సవం నుంచి జూన్ 16 జాతీయ గృహ కార్మికుల దినోత్సవం వరకు ప్రత్యేక యాత్ర చేపట్టనున్నట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ప్రకటించారు. శనివారం హనుమకొండలో జరిగిన సమావేశంలో మాట్లాడిన ఆయన, పోరాటాలతో సాధించిన ఉపాధి హక్కులను కేంద్ర ప్రభుత్వం క్రమంగా బలహీనపరుస్తోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా అమలులో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కూలీలకు హామీ ఇచ్చిన 100 రోజుల ఉపాధిని 60 రోజులకు కుదించే ప్రయత్నాలు



జరుగుతున్నాయని, పైగా పని దినాలు పెంచుతున్నట్లు ప్రకటించినా తగిన నిధులు కేటాయించకుండా రాష్ట్రాలపై భారం మోపుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌ల నిర్ణయాలను పక్కనపెట్టి, కేంద్రం నిర్ణయించిన ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తూ వ్యవస్థను కేంద్రీకరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రాలతో చర్చించకుండా రాజ్యాంగ వ్యతిరేకంగా విధానాలు అమలు చేయడం సరైంది కాదని శంకర్ స్పష్టం చేశారు. ఈ యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర స్థాయిలో కొత్త ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, కవి-గాయకుడు గొల్కొండ బిక్షపతి, మానవ హక్కుల వేదిక కార్యకర్తలు రోహిత్, హరికృష్ణ, నాయకులు పడుగుల నర్సన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి స్వీయ గణనకు అవకాశం

## జనగణ లో ప్రజలంతా పాల్గొనాలి - తహసీల్దార్ రాజ్ కుమార్ విజ్ఞప్తి

**నెక్కొండ, ఏప్రిల్ 25 అక్షర సవాల్:** భారత జనాభా గణన-2027లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వీయ గణన' విధానంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని నెక్కొండ తహసీల్దార్ వి. రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు ఈ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా ప్రతి కుటుంబం తమ ఇంటి,కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా అంతర్జాలం ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు.

**స్వీయ గణన షెడ్యూల్:**

ఏప్రిల్ 26 నుంచి మే 10, 2026 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అధికారిక జాలస్థలం ద్వారా నమోదు చేసుకోవచ్చు. ప్రతి కుటుంబానికి 15 రోజుల



గడువు ఉంటుందని,ఈ సమయంలోనే వివరాలు నమోదు చేయాలని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత ప్రతి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించబడుతుందని,భవిష్యత్తులో వివరాలు సవరించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రం,జిల్లా,గ్రామం/పట్టణం,తపాలా సంకేత సంఖ్య వంటి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని కోరారు. స్వీయ గణన విధానం ద్వారా గణన ప్రక్రియ వేగవంతం అవుతుందని,ఖచ్చితత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. వివరాలు నమోదు చేయలేని వారు లేదా సాంకేతిక సహాయం అవసరమైతే గణన కర్తల సహాయం పొందవచ్చని తెలిపారు. నెక్కొండ మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు,ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయానికి వివరాలు నమోదు చేసి దేశ అభివృద్ధికి సహకరించాలని తహసీల్దార్ వి.రాజ్ కుమార్ తెలిపారు.

# ఆధార్ తంబ్ క్యూలతో రైతుల అల్లర్లు...

## గోదాంలకు ఆలస్యంగా తరలింపుతో ఇబ్బందులు!

**గీసుగొండ, ఏప్రిల్ 25 అక్షర సవాల్:** వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లో రైతుల సమస్యలు మళ్లీ ముదిరాయి. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం వచ్చిన రైతులు ఆధార్ తంబ్ నమోదు కోసం గంటల తరబడి క్యూలో నిలబడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన వసతులు లేక ఎండలోనే నిలబడాల్సి రావడంతో రైతుల ఆవేదన వ్యక్తమవుతోంది. మార్కెట్ యార్డులో తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకపోవడంతో రైతులు విసుగు చెంది నేలపై పడుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. గంటల తరబడి ఎదురుచూసినా పనులు పూర్తి కాకపోవడంతో రైతుల్లో నిరాశ నెలకొంది. ఇంకా కొనుగోలు చేసిన మొక్కజొన్నను గోదాంలకు తరలించడంలో కూడా ఆలస్యం జరుగుతుండటంతో రైతులకు మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిల్వలో ఆలస్యం కారణంగా ధాన్యం



నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఆధార్ తంబ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అదనపు సిబ్బందిని నియమించాలని, కొనుగోలు



చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాంలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

# "దేవుడికి సేవ చేయడమే నా లక్ష్యం" ఆలయ ధర్మకర్త భూక్య మోతిలాల్ నాయక్

## "కొండా దంపతుల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తా" - మీడియా సమావేశంలో వెల్లడి

**వరంగల్ ప్రతినిధి, అక్షర సవాల్:** తాను శ్రీరాముని సేవ కోసమే పనిచేస్తున్నానని, కొండా దంపతుల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని 19వ డివిజన్ నాయకులు, సీతారామాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త భూక్య మోతిలాల్ నాయక్ అన్నారు. శనివారం కాశీబుగ్గలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

**ముఖ్యాంశాలు:**

ఆరోపణలపై స్పష్టత: నెల రోజుల అర్చన కోసం రూ.350 వసూలు చేస్తున్నట్లు తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. "భక్తులు స్వచ్ఛందంగా 30 రోజుల గోత్రనామాల కోసం రూ.350 చెల్లించి రసీదు తీసుకున్నారు. ఆలయానికి వచ్చే ప్రతి రూపాయి ఎండోమెంట్‌కు వెళ్తుంది.



నిందలు వేసిన వారిని దేవుడు శిక్షిస్తాడు" అని అన్నారు.గత పాలకులపై ఆరోపణ: గతంలో ఆలయ నిర్వహణ చూసిన వారికి మంత్రి కొండా సురేఖ రూ.9 లక్షలు మంజూరు చేస్తే ఆ నిధులు దేనికి ఖర్చు చేశారో వివరాలు చెప్పడం లేదని, "దేవుడి సొమ్ముతో కొందరు వడ్డీ వ్యాపారం చేస్తున్నారు" అని ఆరోపించారు.అభివృద్ధి పనులు: ఆలయ ప్రాంగణంలో కళ్యాణ వేదిక కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రూ.4 కోట్ల 20 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. శుభకార్యాలకు మెయింటెనెన్స్ చార్జీలు రూ.4 వేలు మాత్రమే తీసుకునేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదనంగా ఆలయ అభివృద్ధి కోసం రూ.29 లక్షల 70 వేలు మంజూరయ్యాయని, పనులు జరుగుతున్నాయని చెప్పారు.సేవా కార్యక్రమాలు: కరోనా సమయంలో ప్రజలకు సేవ చేశానని, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గుళ్లు, గోపురాలకు విరాళాలు, నిరుపేదలకు ఆర్థిక సహాయాలు చేశానని, లక్షల రూపాయలు ఖర్చు చేశానని మోతిలాల్ నాయక్ తెలిపారు.

# 5 శాతం రిబేట్ ను సద్వినియోగం చేసుకోండి

**ఏప్రిల్ 30 చివరి తేదీ**

**డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి రెడ్డి...**

**వరంగల్,ఏప్రిల్ 25 అక్షర సవాల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థలోని ఇంటి పన్ను దారులు.. ఐదు శాతం రిబేట్ ను సద్వినియోగం చేసుకోవాలని కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి రెడ్డి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈనెల 30 లోపు ఇంటి పన్ను చెల్లింపుదారులకు పన్ను లో భాగంగా ఐదు శాతం రిబేట్ అవకాశం కలదని ఇట్టి అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఇంటి పన్ను దారులు.. ఇంటి పన్ను కట్టడానికి వందలాదిగా క్యూ కడుతున్నారని.. ఐదు శాతం తగ్గింపును సద్వినియోగం చేసుకొని మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి సహకరించాలని ఆమె కోరారు.



# డీజీపీ ర్యాంకర్లకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు...

**ఐసీసీసీలో ముఖ్యమంత్రిని కలిసిన సీనియర్ పోలీస్ అధికారులు**

**హైదరాబాద్ ప్రతినిధి, అక్షర సవాల్:** డీజీపీ ర్యాంకుకు పదోన్నతి పొందిన ఆరుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులు శుక్రవారం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీవీ శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేశ్ భగవత్, చారు సిన్హా, డాక్టర్ అనిల్ కుమార్, వీసీ సజ్జనార్ లను ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో రాష్ట్ర భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.



# ప్రత్యేక రాష్ట్రం తోనే వైసిపికి పూర్వ వైభవం!

**కర్నూలు, ఏప్రిల్ 25 :**ఎలాగైనా పూర్వ వైభవం సాధించాలన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టార్గెట్. కూటమి దూకుడు చూస్తుంటే అది సాధ్యమయ్యే పని కాదు అని తెలుస్తోంది. ఈ తరుణంలో కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో ప్రాంతీయ విద్వేషాలను రగిలించేందుకు కూడా వెనుకడుగు వేయడం లేదని కూటమి ఆరోపిస్తోంది. ఏ రాయలసీమ ను అడ్డం చేసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో.. అదే ప్రాంతాన్ని ఎటువంటి అభివృద్ధి చేయలేదు ఆ పార్టీ. ప్రధానంగా సాగునీరు, పారిశ్రామిక అభివృద్ధి వంటి కీలక రంగాల్లో చేసిందేమీ లేదు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలోకి రాగానే రాయలసీమ ప్రయోజనాల పేరిట కొత్త నాటకం ప్రారంభించింది ఆ పార్టీ. అమరావతి పై విషం చిమ్ముతూ.. డబ్బునంత అక్కడే ఖర్చు పెడుతున్నారంటూ సీమ ప్రజలలో వ్యతిరేక భావన వచ్చేలా ప్రయత్నిస్తోంది.గతంలో మూడు రాజధానులు అన్నది వైయస్సార్ కాంగ్రెస్. అప్పట్లో న్యాయ రాజధాని పేరుతో కర్నూలుకు ఒక హైకోర్టు ప్రతిపాదన చేసింది. ఇప్పుడేమో మావిగన్ అంటూ అమరావతి పక్కనే నగరాలను కలుపుతూ రాజధాని చేయాలని చూస్తోంది. మరోవైపు రాయలసీమకు అన్యాయం జరుగుతోందంటూ కొత్త నినాదాలు అందుకుంది. ఐదేళ్ల లో రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో కానీ.. ఉపాధి కల్పనలో కానీ.. వైయస్సార్ కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైంది. హంద్రీ నీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులను పూర్తిగా గాలికి వదిలేసింది. ఇప్పుడు రాయలసీమ ప్రయోజనాల పేరుతో అక్కడి ప్రజల్లో ఒక రకమైన వ్యతిరేక భావన ప్రభుత్వం పై వచ్చేలా పన్నాగం పన్నుతోంది.అమరావతి పై విషం చిమ్మడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆపడం లేదు. దానిని రాయలసీమలో మూడు పెడుతూ ప్రచారం చేస్తోంది. కానీ అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతానికి చెందినది కాదు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆర్థిక వనరు కూడా. అక్కడ సృష్టించే ప్రతి రూపాయి, సంపద రాష్ట్రంలోని అన్ని జిల్లాల అభివృద్ధికి దోహదం చేయనుంది. సమాజంతో పాటు పరిస్థితులపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి ఇది తెలిసిందే. ఇప్పటికే రాష్ట్ర విభజన జరిగి రెండు రాష్ట్రాలు ఎంతలా నష్టపోయాయి తెలియంది కాదు. ఇప్పుడు ప్రత్యేక ప్రాంతం నినాదాన్ని ప్రజలు లెక్క చేసే స్థితిలో లేరు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు కూడా వర్కౌట్ కావు.

# ఇనామ్ భూములపై క్లారిటీ

**విజయవాడ, ఏప్రిల్ 25:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇనామ్ భూములక సంబంధించి మరో మెమో జారీ చేసింది. మతపరమైన ఇనామ్‌లకు మినహాయింపు వర్తించదని క్లారిటీ ఇచ్చింది. మతపరమైన, దేవాదాయ, సంస్థాగత సర్వీస్ ఇనామ్ భూములకు మినహాయింపు వర్తించదని తెలిపింది. ఈ మేరకు సీఎస్ సాయిప్రసాద్ ప్రత్యేకంగా మరో మెమో జారీచేశారు. మతపరమైన, దేవాదాయ, సంస్థాగత సర్వీస్ ఇనామ్ భూముల అంశంపై క్లారిటీ ఇచ్చారు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఇనామ్ భూములకు విముక్తి కల్పించిన సంగతి తెలిసిందే. విలేజ్ సర్వీసు ఇనాం భూములకు నిషేధిత జాబితా నుంచి తొలిగించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం లక్షా 36వేల24 ఎకరాల భూములకు రిజిస్ట్రేషన్లపై ఉన్న నిషేధం ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో సర్వీసు ఇనామ్ భూములకు విముక్తి కల్పించారు. తాజాగా ఇనామ్ భూములకు సంబంధించి ప్రభుత్వం మరో ముఖ్యమైన స్పష్టత ఇచ్చింది. రాష్ట్రంలో మతపరమైన ఇనామ్ భూములకు ఈ మినహాయింపు వర్తించదని మరో మెమో విడుదల చేశారు.రాష్ట్రంలో ఇటీవల ఇచ్చిన మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ అనుమతులు మతపరమైన, దేవాదాయ, సంస్థాగత సర్వీస్ ఇనామ్ భూములకు వర్తించదని సీఎస్ సాయిప్రసాద్ మరో మెమో ద్వారా క్లారిటీ ఇచ్చారు. మతపరమైన, దేవాదాయ, సంస్థాగత సర్వీస్ ఇనామ్ భూములకు సంబంధించి నిబంధన ఉంటుంది. ఏపీ ఇనామ్స్ చట్టం-1956ను బట్టి.. ఈ ఇనామ్‌లు మతపరమైన సంస్థలకు సేవ చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ భూముల సాగుదారులు వారి జీవనోపాది కోసం భూమిని సాగు చేసుకుంటూనే సేవలు అందించాలి. గ్రామ పనివారు.. అలాగే గ్రామ సర్వీస్ ఇనామ్‌లు గ్రామంలో వృత్తి పనివారికి, సమాజానికి సేవ చేసినందుకు కేటాయించినవని గుర్తు చేశారు. వీరు దైవ సేవ చేయాల్సిన నిబంధన లేదని.. ఈ భూములు ఏపీ ఇనామ్స్ చట్టం-1956 పరిధిలోకి రావని కూడా పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం ఈ నెల 17న ఇచ్చిన మెమో గ్రామ పనివారు, గ్రామ సర్వీస్ ఇనామ్‌లకే వర్తిస్తుందన్నారు. మతపరమైన, సంస్థాగత సర్వీస్ ఇనామ్ భూములకు వర్తించదని క్లారిటీ ఇచ్చారు.పూర్వకాలంలో రాజులు, పాలకులు ఆలయాలు, మసీదుల కోసం.. మతపరమైన సేవలు అందించేవారి కోసం ఇచ్చిన భూముల్ని.. మతపరమైన ఇనామ్ భూములు అంటారు. గతంలో ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలు, ఆలయాల మరమ్మతుల పనులు, అర్చకులతో పాటు సేవలు అందించినవారి జీవనోపాధి కోసం ఈ భూముల్ని కేటాయించారు. ఈ భూములు సాగు చేసుకునేవారికి వచ్చే ఆదాయాన్ని జీవనోపాధికి ఉపయోగించుకుంటూనే మతపరమైన సేవలు కూడా అందిందించాలి. సాధారణ ఇనామ్ భూములలాగా వీటిని విక్రయించడానికి, రిజిస్ట్రేషన్ చేయడానికి వీల్లేదు.. కొన్ని పరిమితులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన మినహాయింపులు కేవలం గ్రామ సేవా ఇనామ్‌లకే వర్తిస్తాయని స్పష్టత ఇచ్చారు. ఈ మినహాయింపులు మతపరమైన, దేవాదాయ ఇనామ్‌లకు వర్తించవని తేల్చి చెప్పారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం మతపరమైన ఇనామ్‌లపై స్పష్టతనిస్తూ తాజాగా మరో మెమోను జారీ చేసింది.. ఈ భూముల విషయంలో ఎలాంటి కన్ఫ్యూజ్ లేకుండా క్లారిటీ ఇచ్చారు.

# మండలిలో పట్టు కోసం ప్రణాళికలు

**గుంటూరు, ఏప్రిల్ 25:**వైయస్సార్ కాంగ్రెస్పార్టీకి చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. కొంతమంది అయితే వైసిపి ద్వారా వచ్చిన పదవులను సైతం వదులుకునేందుకు సిద్ధపడ్డారు. ఆ పదవులకు రాజీనామా చేశారు. కూటమి పార్టీలో చేరిపోయారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన రాజీనామాను ఆమోదించారు కానీ.. పదవులకు రాజీనామా ఆమోదించడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలా మంది ఎమ్మెల్సీలు గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీలో చేరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డిని వారు విమర్శిస్తున్నారు. అలాంటి వారిపై కచ్చితంగా చర్యలకు డిమాండ్ చేస్తారు. అనర్హత వేటు వేయాలని కోరుతారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి లేదు. వ్యక్తిగతంగా రాజీనామా చేసినా ఆమోదించక.. బలవంతంగా ఆ పదవుల్లో ఉండాల్సిందేనని తేల్చి చెబుతున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఆ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. శాసనమండలి చైర్మన్ ఫార్మేట్లో తమ రాజీనామాలను సమర్పించారు. కానీ మండలి చైర్మన్ ఆమోదించకపోవడం వెనుక పెద్ద రాజకీయ కోణం ఉంది. సాంకేతికంగా వారు వైసిపి ఎమ్మెల్సీలు గానే కొనసాగాలని కోరుకుంటున్నారు. దీని వెనుక భారీ మాయాజాలం ఉంది. రాజీనామా చేసిన మరుక్షణం తమ బలం తగ్గిపోతుంది శాసనమండలిలో. ఆపై కూటమి బలం పెరిగిపోతుంది. చివరికి న్యాయస్థానాలు ఆదేశించినా శాసనమండలి చైర్మన్ వారి రాజీనామాలను ఆమోదించలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇదే ఎమ్మెల్సీలతో రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యుల రాజీనామాలు ఆమోదం పొందాయి. వారి స్థానంలో కొత్త వారి ఎన్నిక కూడా జరిగిపోయిందిమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. ఆ బలంతో రాజకీయం చేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం గురించి తెలియంది కాదు. 11 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే వారు సభకు వెళ్లడం లేదు. ఉన్న ఎమ్మెల్సీలపై ఆధారపడి శాసనమండలిలో రాజకీయం చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అక్కడ బలం తగ్గిపోతుందని తెలిసి ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం పొందడం లేదు. చివరకు న్యాయస్థానాలు ఆదేశిస్తున్న వారు వినడం లేదు. అయితే దీనిపై కూటమి ఎలా ముందుకు వెళ్తుందో చూడాలి.

# భూముల విలువల సవరణ

- మొదటి పేజీ తరువాయి

దానికి సానుకూలత వ్యక్తం చేసింది. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ విధానాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా ఎటువంటి నగదు బదిలీలకు తావులేకుండా అమలు చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. పరిశ్రమల వల్ల కాలుష్యం ఉండకూడదని అదే సమయంలో అవి లాభసాటిగా నడవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.అయితే హిల్ట్ పాలసీపై రాజకీయంగా తలెత్తుతున్న కొన్ని విమర్శలను పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు కొట్టిపారేశారు. చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ విధానం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని కొందరు నేతలు భయపెట్టే ప్రయత్నం చేశారని కానీ పారదర్శకమైన ఈ విధానంలో ఎవరికీ అనుమానాలు అవసరం లేదని తాము భావిస్తున్నట్లు తెలిపారు. భూ వినియోగ మార్పిడి ఛార్జీలను రోడ్డు విస్తీర్ణాన్ని బట్టి 30 శాతం నుంచి 50 శాతం వరకు నిర్ణయించారని అయితే వీటిని స్వల్పంగా తగ్గించాలని పారిశ్రామికవేత్తలు విజ్ఞప్తి చేశారు. రాయితీలు ఇవ్వకపోయినా సరే పరిశ్రమల స్థాపనకు తగినంత భూమిని కేటాయించాలని వారు కోరారు.మరోవైపు, రాష్ట్రంలోని అన్ని శాఖల పరిధిలో ఉన్న భూముల వివరాలను సమగ్రంగా సేకరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న భూములు, ఆక్రమణకు గురైన ప్రాంతాలు, ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న స్థలాల డేటాను సిద్ధం చేయాలని సూచించారు. అన్ డెవలప్డ్ ల్యాండ్ పాలసీ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు భాగస్వామ్యంతో పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయాలు రాష్ట్రంలో పారిశ్రామిక రూపురేఖలను మార్చడమే కాకుండా.. పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉంది.

## ఆర్టీసీ బలోపేతానికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మొదటి పేజీ తరువాయి



ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు.

**మా ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవు..**

ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సర్వీసు నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని ప్రస్తావించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఆర్టీసీ ఒక లైఫ్ లైన్‌లా పనిచేస్తోందని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

# కొత్త డీజీపీగా సీవీ ఆనంద్..

- మొదటి పేజీ తరువాయి

కావడం, క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల నిర్వహణలో ఆయనకు ఉన్న అపార అనుభవం ఆయనకు కలిసి వచ్చే అంశాలు. ప్రస్తుతం హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆనంద్.. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐపీఎస్ అధికారుల బదిలీలు కూడా సీవీ ఆనంద్ డీజీపీ అవుతారనే ప్రచారానికి మరింత బలం చేకూర్చాయి. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆనంద్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి.. ఆ స్థానాన్ని శిఖాగోయెల్‌కు అప్పగించారు. ఇది ఆయనను డీజీపీ పదవికి కేటాయించడానికేనని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఒకవైపు సీనియారిటీ, మరోవైపు ప్రభుత్వ నమ్మకాన్ని గెలుచుకున్న అధికారి కావడంతో సీవీ ఆనంద్ పేరు దాదాపు ఖరారైనట్లేనని తెలుస్తోంది. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవీకాలం ముగిసేలోగా.. అంటే ఈ నెలాఖరులోపు కొత్త డీజీపీ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆమోదం లభించిన వెంటనే హోంశాఖ జీవో విడుదల చేయనుంది.ఇక తెలంగాణలో పలువురు సీనియర్ ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 1994 బ్యాచ్‌కు చెందిన శిఖాగోయెల్‌ను హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆమె విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా ఉన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్‌గానూ కొనసాగాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏసీబీ డైరెక్టర్‌గా ఉన్న 2004 బ్యాచ్ ఐపీఎస్ డా.తరుణ్‌జోషిని ఫ్యూచర్‌సిటీ కమిషనర్‌గా బదిలీ చేశారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్‌ఐబీ) ఐజీపీగా ఉన్న 2006 బ్యాచ్ ఐపీఎస్ సుమతిని మల్కాజిగిరి కమిషనర్‌గా నియమించారు.

# గందరగోళమన్న బీఆర్ఎస్
# లైట్ అంటున్న బీజేపీ

- మొదటి పేజీ తరువాయి

కోసం లక్ష సూపర్‌న్యూమరీ పోస్టుల కేటాయింపు.

**5. సామాజిక న్యాయం: అన్ని వర్గాల వారి సంక్షేమానికి ప్రాధాన్యత**

కవిత ప్రకటనపై బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. టీఆర్ఎస్ ఫార్టీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. పాత పార్టీల పేర్లను పోలిన పేర్లతో కొత్త పార్టీలను అనుమతించరని ఆయన స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రజలను గందరగోళానికి గురిచేసే ఎత్తుగడ మాత్రమేనని కొట్టిపారేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఠ ద్వారా పేర్కొన్నారు.మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందిస్తూ.. తెలంగాణలో ఎన్ని పార్టీలు వచ్చినా బీజేపీకి వచ్చే నష్టం లేదని ధీమా వ్యక్తం చేశారు. గతంలో టీఆర్ఎస్, ఇప్పుడు బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు పుట్టబోయే టీఆర్ఎస్ అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు అవినీతి రహిత మోదీ పాలన వైపే ఉన్నారని, తెలంగాణలో బీజేపీయే అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి కవిత కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

## 3.50 కోట్ల మందికి
# అమ్మనై పాలన అందిస్తా..








- మొదటి పేజీ తరువాయి

"ఉచిత విద్య, ఉచిత వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం" అనే పంచ సూత్రాలే పార్టీకి ఇరుసు అని ప్రకటించారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, కార్పొరేట్ వైద్యం ఉచితం, 24 గంటల ఉచిత కరెంట్, యువతకు 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు, మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలు, ఉద్యమకారులకు లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

**రేవంత్‌పై విమర్శలు:**

"రేవంత్ రెడ్డి కర్కోటక, నియంత సీఎం. వెలుగుమట్లలో ఇళు కూల్చేసి గర్భిణీకి అబార్షన్ అయ్యింది. రెండు నెలల చిన్నారిని కాళ్లతో తన్ని చంపినా కేసు లేదు. గురుకులాల్లో విషం పెట్టినా స్పందన లేదు. కర్కోటక, రాక్షస రేవంత్ సర్కార్‌ను తరిమేసేందుకు టీఆర్ఎస్ పాంచజన్యాన్ని పూరిస్తున్నా" అని కవిత మండిపడ్డారు.

**కేసీఆర్‌పై ఆరోపణలు:**

ఉద్యమకాలంలో ప్రజల కోసం పరితపించిన కేసీఆర్ ఇప్పుడు గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో బందీ అయ్యారు. ఆయన మన కేసీఆర్ కాదు, ఆత్మలేని మరబొమ్మ. కాళేశ్వరంలో అవినీతి చెబితే పందికొక్కులను పక్కన పెట్టుకొని నన్నే సస్పెండ్ చేశారు. లక్షా 89 వేల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారు అని విమర్శించారు.

**బీజేపి ఎంపీలు బానిసలు:**

"బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ కోల్పోయింది. కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రథ చక్రం దారి తప్పింది. ఇసుక దందా మీద ప్రేమతో దళితుల మీద లాఠీలు విరిగాయి. బీజేపీ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి. మహిళ బిల్లు, కుల గణనను తొక్కిపెట్టారు. 8 మంది ఎంపీలు బానిసలుగా ఉన్నారు" అని కవిత దుయ్యబట్టారు. "ఆనాడు పరిపాలన చేసిన కుటుంబంలో నేనూ భాగమే. అందుకు సిగ్గుపడుతున్నా. క్షమాపణ మాత్రమే చెబితే సరిపోదు. తప్పులు దిద్దుకునేందుకే తెలంగాణ రాష్ట్ర సేనగా వస్తున్నాం" అని కవిత స్పష్టం చేశారు. సభకు 1,500 బస్సులు, 2 వేలకు పైగా వాహనాల్లో కార్యకర్తలు తరలిరావడంతో మునీరాబాద్ జనసంద్రమైంది. అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పించి భారీ ర్యాలీగా కవిత సభకు తరలి వచ్చారు.



# ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం...

- మొదటి పేజీ తరువాయి

లేదా కాంప్లెక్స్‌లో ఉండే ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన మొదలయ్యేలోగా అన్నీ సిద్ధం చేస్తామని తెలిపారు. రెండో దశ జనగణనలో భాగంగా 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తామని తెలిపారు. మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కింగ్ చేస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి జనగణనకు సంబంధించిన యాప్ ద్వారా 33 ప్రశ్నలను అడిగి వాటిని పూరిస్తారని చెప్పారు. జనగణనకు సంబంధించి ఒక ఇంటి నుంచి ఒక మొబైల్ నెంబర్ తీసుకుంటామని చెప్పారు. భాషను, ఇంటి పెద్దల వివరాలు సరిగ్గా ఇవ్వాలని సూచించారు. మొబైల్ నెంబర్, భాష, ఇంటి పెద్ద పేర్లను ఒకసారి నమోదు చేస్తే, వాటిని మార్చడానికి వీలుండదని తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఉచిత విద్య
# కవిత 'పాంచజన్యం' హామీలు

**ఐదు కీలక హామీలు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు**

**ఉచిత విద్య, ఉచిత వైద్యం ప్రకటించిన కవిత**

**రైతును రాజుగా చేస్తామన్న కవిత**

**ఉపాధి కోసం యువతకు రుణాలు**



'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాంచజన్యం పేరుతో ఐదు హామీలను ప్రకటించారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె పార్టీ పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కీలకమైన ఐదు హామీలను అమలు చేస్తామని తెలిపారు. విద్య: ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లోనూ ఉచిత విద్యను అందిస్తామని ప్రకటించారు. విద్యకు ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలని, కానీ నాడు కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేశారని ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే దారిలో నడుస్తున్నారని మండిపడ్డారు. వైద్యం: ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ప్రైవేటు ఆసుపత్రిలో కూడా ఏ వ్యాధికి అయినా ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. వ్యవసాయం: రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమని కవిత తెలిపారు. ప్రస్తుతం ఏ బ్యాంకుకు లేదా ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా సూటు బూటు వేసుకుని వస్తే కుర్చీ మీద కూర్చోబెట్టి గౌరవిస్తారని, కానీ రైతుకు మాత్రం సరైన గౌరవం ఇవ్వడం లేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక రైతుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఉపాధి: ప్రస్తుతం ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నాయని, కానీ ఉపాధిపై దృష్టి సారించడం లేదని కవిత ఆరోపించారు. తమ ప్రభుత్వం వస్తే ఉపాధి కోసం యువతకు రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయం: తమ ప్రభుత్వంలో సామాజిక న్యాయం పాటిస్తామని కవిత చెప్పారు. తాను తల్లి స్థానంలో ఉన్నానని కాబట్టి తాను జేబు చూడనని, తెలంగాణ ప్రజల బాగోగులు చూస్తానని తెలిపారు. సామాజిక తెలంగాణను సాధించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం జరగాల్సిందే అన్నారు. అగ్రకులాల్లోని పేదలను కూడా ఆదుకుంటామని అన్నారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ముంగిటకు వస్తోందని, సామాజిక న్యాయం తెస్తుందని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ రాజకీయాలతో పాటు ప్రజాపోరాటాలు చేస్తుందని కవిత తెలిపారు.

## రామన్నపల్లికి రామన్న.. దత్తత గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25** : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామన్న పల్లెకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నారు. దత్తత గ్రామమైన రామన్నపల్లెలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు గజభీంకర్ రాజన్న, ఇతర బీఆర్ఎస్ నాయకులు విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పరిశీలించారు. కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో రామన్నపల్లె గ్రామస్తులు మొత్తం తెలంగాణ ఉద్యమానికి మద్దతు పలికారు. దీంతో ఆ గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామంలోని ఎల్లమ చెరువుకు వచ్చే వరద కాల్వను తవ్వించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేటీఆర్ సైతం ఆ గ్రామాన్ని దత్తత తీసుకుని ఆదర్శంగా నిలిపాడు. తాజాగా ఈ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఇవాళ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. చాలా రోజుల తర్వాత కేటీఆర్ గ్రామానికి వస్తుండటంతో రామన్నపల్లెలో పండుగ వాతావరణం నెలకొంది. కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్తులు భారీ ఏర్పాట్లు చేశారు.



## ఎంపీడీవోల బదిలీలకు రంగం సిద్ధం..

**మే 1లోగా వివరాలు ఇవ్వాలని ఆదేశాలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 24** మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవో) బదిలీల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఇచ్చిన జీవో మేరకు ఎంపీడీవోల బదిలీలు, పోస్టింగ్ కోసం ప్రతిపాదనలు పంపించాలని ప్రభుత్వం కోరింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు(సీఈవో), తమ పరిధిలో పనిచేస్తున్న ఎంపీడీవోల పూర్తి వివరాలను సమర్పించాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశించారు. అవసరమైన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీల రూపంలో మే 1 లోపు ఈ-సెక్షన్ మెయిల్ ఐడీకి పంపాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం మే మొదటి వారం తర్వాత బదిలీల తుది జాబితాను వెల్లడించే అవకాశం ఉన్నది.

**త్వరలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలు**

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియను వేగవంతం చేసింది. బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన జీవో మేరకు, గ్రేడ్-×, ××, III పంచాయతీ కార్యదర్శుల బదిలీ లు, పోస్టింగ్ కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్ని జిల్లాల పంచాయతీ అధికారులు, తమ పరిధి లో పనిచేస్తున్న అర్హులైన పంచాయతీ కార్యదర్శుల పూర్తి వివరాలను సమర్పించాలని శుక్రవారం పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీచేశారు.

## తెలంగాణ నుంచి సివిల్ సర్వెంట్లు రావాలి : డీజీపీ

**హైదరాబాద్, ఏప్రిల్** : తెలంగాణ నుంచి ఎక్కువ సంఖ్యలో సివిల్ సర్వెంట్లు రావాలని డీజీపీ శివధర్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం తన పోలీసు ఆఫీసర్స్‌మెస్‌లో 2025 సివిల్స్ ఫలితాల్లో రాష్ట్రం నుంచి ఎంపికైన విజేతలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 33 ఏండ్ల క్రితం తాను సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసినప్పటి పరిస్థితులకు, ఇప్పటికి చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. అభ్యర్థులు పోటీని ఎదురొని విజేతలుగా నిలవడం అభినందనీయమని తెలిపారు. శాంతిభద్రతల విభాగం డీజీపీ మహేశ్ ఎం భగవత్ మాట్లాడుతూ.. తనతోపాటు శైలేంద్ర, కులకర్ణి, అగర్వాల్ వంటి అధికారులు టీం మెంటార్లుగా ఉండి అభ్యర్థులకు వాట్సాప్ గ్రూపులు, జూమ్ మీటింగ్ ద్వారా సూచనలు ఇస్తున్నట్టు తెలిపారు.



## కేసీఆర్ ఇప్పుడు మనిషి కాదు.. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన రారు

**టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన) పార్టీని ప్రకటించిన కవిత**

**తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ కోల్పోయిందని ఎద్దేవా**

**కేసీఆర్ ఒక మర మనిషి అంటూ ఘాటు వ్యాఖ్యలు**

**తెలంగాణ ఆత్మను కాపాడేందుకే కొత్త పార్టీ అని వెల్లడి**

తెలంగాణ రాజకీయ యవనికపై ఒక భారీ విస్ఫోటనం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీకి కొంత కాలం క్రితం రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాజకీయాల్లో తన ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. తన తండ్రి కేసీఆర్ పైనే తిరుగుబాటు జెండా ఎగురవేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా జనసముద్రం సాక్షిగా ఆమె తన కొత్త పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన' (౮=ూ) పేరును ప్రకటించి, రాజకీయ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఈ బహిరంగ సభలో బీఆర్ఎస్ ను కవిత పూర్తిగా టార్గెట్ చేశారు. కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ రథం దారితప్పిందని, సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైందని ఆమె ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు.. "కేసీఆర్ గారు ఇప్పుడు మన మనిషి కాదు.. ఆయనో మరమనిషి. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన బయటకు రారు. తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయింది" అని కవిత అన్నారు. ప్రజలకు ఏ చిన్ని కష్టం వచ్చినా ఆనాటి కేసీఆర్ బయటకు వచ్చేవారని... ఈనాటి కేసీఆర్ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో చేనేత కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో వారి కోసం కేసీఆర్ జోలె పట్టిన సందర్భాన్ని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేసీఆర్ లో మార్పు వస్తుందేమోనని తాను చాలా కాలంగా ఎదురు చూశానని... ఆయనలో మార్పు రాకపోగా, తననే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మను కాపాడేందుకే తాను కొత్త పార్టీ పెట్టానని చెప్పారు.



# కేసీఆర్ నిర్మించిన పునాదులపైనే కవిత పార్టీ

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**టీఆర్ఎస్ పేరుతో పార్టీని ప్రారంభించిన కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రస్థానంలో ఒక సాహసోపేతమైన మలుపు తీసుకున్నారు. కేవలం ఒక కొత్త పార్టీని స్థాపించడమే కాకుండా, తన తండ్రి కేసీఆర్ నిర్మించిన రాజకీయ పునాదుల పైనే ఎదిగేలా ఆమె రెడీ చేసుకున్న రూట్ మ్యాప్ తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులు తీసుకు రానుంది. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్ గా మార్చే ఆలోచన ఉందని కేటీఆర్ చెప్పారు. దీనికి కారణం ప్రజలు బీఆర్ఎస్ పేరు మార్పుతో అనుబంధం కోల్పోయినట్లుగా ఫీలవుతున్నారని కూడా చెప్పారు. అయితే బీఆర్ఎస్ పార్టీని మళ్లీ టీఆర్ఎస్ గా మార్చేందుకు ఆసక్తి చూపించలేదు. ఇంతలోనే కవిత పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేన గా ప్రకటించారు. దీని వెనుక లోతైన రాజకీయ వ్యూహం ఉంది. బీఆర్ఎస్‌గా మారిన తర్వాత తెలంగాణ సమాజంలో టీఆర్ఎస్ అనే బ్రాండ్ పట్ల ఉన్న సెంటిమెంట్ అనాథగా మారిందని ఆమె గుర్తించారు. ఇప్పుడు సేన పేరుతో ఆ పాత బ్రాండ్‌ను తిరిగి సొంతం చేసుకోవడం ద్వారా, తెలంగాణ అస్తిత్వానికి అసలైన వారసురాలిని తానే అని ప్రజలకు సంకేతం ఇచ్చారు. టీఆర్ఎస్ అంటే ఇప్పుడు నా పార్టీయే అనే అర్థం వచ్చేలా ఆమె చేసిన ప్రసంగం, ఉద్యమకారులను తనవైపు తిప్పుకునే ప్రయత్నంగా కనిపిస్తోంది. తన ప్రసంగంలో కవిత ఎక్కడా తండ్రి పట్ల మమకారం చూపలేదు. కేసీఆర్ ఒకప్పుడు ఉద్యమ వీరుడని, కానీ ఇప్పుడు ఆయన కేవలం ఒక మరమనిషి గా మారిపోయారని వ్యాఖ్యానించడం ద్వారా ఆమె తన రాజకీయ దారిని స్పష్టం చేసుకున్నారు. కుటుంబ సభ్యురాలిగా గత పదేళ్ల పాలనలోని వైఫల్యాలకు క్షమాపణలు కోరడం ద్వారా, ఆమె ప్రజల ముందు ఒక క్లీన్ ఇమేజ్ తో రావాలని ఆశిస్తున్నారు. తండ్రి నీడ నుండి బయటకు వచ్చి, సొంతంగా ఎదిగే క్రమంలో ఆమె సెంటిమెంట్లను పక్కన పెట్టేసి అత్యంత వాస్తవిక రాజకీయాలను ఎంచుకున్నారు. సామాజిక రథ చక్రం విరిగి ముక్కలైంది అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ హయాంలో అణచివేతకు గురైన వర్గాలను ఉద్దేశించినవే. రైతులకు సంకెళ్లు, దళితులకు దెబ్బలు, ఫోన్ ట్యాపింగ్‌తో నిఘా నీడన బతుకులు.. ఇవేవీ మనం కోరుకున్న తెలంగాణ కాదని ఆమె కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మను కోల్పోయిందని, దానికి ప్రత్యామ్నాయంగా తాను ఒక ప్రజాస్వామ్యయుత వేదికను అందిస్తున్నానని ఆమె కన్విన్సింగ్ గా చెప్పుకోగలిగారు. పార్టీలో తనను పక్కన పెట్టి, అవినీతి పరులైన పందికొక్కుల్ని కేసీఆర్ నెత్తిన పెట్టుకున్నారని కవిత చేసిన ఆరోపణ పార్టీ అంతర్గత సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. పార్టీని దోచుకునే వారికి ప్రాధాన్యత పెరిగిందని, నిబద్ధత గల వారికి స్థానం లేదని ఆమె మండిపడ్డారు. ఈ వ్యాఖ్యల ద్వారా బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని తన పార్టీ వైపు ఆకర్షించేందుకు ఆమె గట్టి పునాది వేశారు. తన టీఆర్ఎస్ లో పారదర్శకత ఉంటుందని, అవినీతికి తావుండదని ఆమె హామీ ఇచ్చారు. చివరగా, తాను ఒక అమ్మగా ప్రజల కష్టాలు తీరుస్తానని చెప్పడం ద్వారా ఆమె ఒక ఎమోషనల్ కనెక్ట్ ఏర్పరచుకున్నారు. బీఆర్ఎస్ ఒక కార్పొరేట్ సంస్థలా మారిందని, తన తెలంగాణ రాష్ట్ర సేన మాత్రం ఒక కుటుంబంలా ఉంటుందని ఆమె నమ్మించగలిగారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా తన అడుగులు వేస్తున్నారు. తెలంగాణ గడ్డపై ఇప్పుడు అసలైన టీఆర్ఎస్ పోరు మొదలైందని ఆమె చాటిచెప్పారు. కవిత రాజకీయంతో బీఆర్ఎస్ పార్టీకి చిక్కులు తప్పకపోవచ్చనిరాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.



# డిస్టెన్స్ మోడ్ లో డిగ్రీ..

**సర్కారీ ఉద్యోగాలకు రెడ్ సిగ్నల్**

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**దూరవిద్యా విధానంలో డిగ్రీలు పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. ఇతర రాష్ట్రాలకు చెందిన విశ్వవిద్యాలయాలు తమ రాష్ట్ర సరిహద్దులు దాటి నిర్వహిస్తున్న స్టడీ సెంటర్ల ద్వారా పొందే డిగ్రీలు ప్రభుత్వ ఉద్యోగాలకు పనికిరావని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ తీర్పుతో వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకమైంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022లో విడుదల చేసిన లైబ్రేరియన్ పోస్టుల నోటిఫికేషన్ ఈ వివాదానికి మూలమైంది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న కొందరు అభ్యర్థులు.. ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ ఇన్ లైబ్రరీ సైన్స్ పూర్తి చేశారు. అయితే వీరు ఈ డిగ్రీని ఏపీలో కాకుండా తెలంగాణలో ఉన్న ఆ వర్సిటీ స్టడీ సెంటర్ల ద్వారా దూరవిద్యా విధానంలో పొందారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో వీరి డిగ్రీలు చెల్లవని టీజీపీఎస్సీ తిరస్కరించడంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో ఇదే తరహా డిగ్రీలతో కొందరికి ఉద్యోగాలు వచ్చాయని వారు వాదించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక రాష్ట్ర చట్టం కింద ఏర్పడిన విశ్వవిద్యాలయం తన కార్యకలాపాలను ఆ రాష్ట్ర సరిహద్దులకే పరిమితం చేయాలి. ఇతర రాష్ట్రాల్లో స్టడీ సెంటర్లు పెట్టి డిగ్రీలు ఇవ్వడం యూజీసీ నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. 2013లో యూజీసీ జారీ చేసిన పబ్లిక్ నోటీసు ప్రకారం.. ఏ వర్సిటీ కూడా తన ప్రాదేశిక అధికార పరిధిని దాటి వెళ్లకూడదు. తెలంగాణలో ఏపీ వర్సిటీ సెంటర్లు నిర్వహించడం చట్టవిరుద్ధమని కోర్టు తెలిపింది. 2017 నియామకాల్లో ఇలాంటి డిగ్రీలను అంగీకరించారు కదా అని అభ్యర్థులు చేసిన వాదనను కోర్టు తోసిపుచ్చింది. "గతంలో జరిగిన అవకతవకలు లేదా తప్పులను.. కొత్త తప్పులకు సమర్థనగా వాడలేము" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని నిబంధనలు స్టడీ సెంటర్ల నిర్వహణకు అనుమతిస్తాయన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. ఈ తీర్పు కేవలం లైబ్రేరియన్ పోస్టులకే పరిమితం కాకుండా రాబోయే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలో ఉంటూ పక్క రాష్ట్రాల వర్సిటీల (ఉదాహరణకు ఆచార్య నాగార్జున, అన్నామలై, మదురై కామరాజ్ వంటివి) స్టడీ సెంటర్ల ద్వారా డిగ్రీలు పొందిన వారు ఇప్పుడు ఆందోళనలో ఉన్నారు.



# మే 25 నుంచే వానలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**ఈ సామి మార్చి మొదటి నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్ ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, భారత దేశంలోని చాలా ప్రాంతాలు తీవ్రమైన ఎండలతో జనాలు అల్లాడిపోతున్నాయి. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 43-44 డిగ్రీలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ ఎండలు మరింత ముదిరే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలోనే దేశ ప్రజలకు మరో చల్లని శుభవార్త కూడా చెప్పింది. గతంతో పోల్చుకుంటే ఈసారి నైరుతి రుతుపవనాలు ముందే దేశాన్ని చేరుకుంటాయిన తెలిపింది. యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం-రేంజ్ వెదర్ ఫోర్కాస్ట్స్ అంచనాల ప్రకారం, ఈసారి నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే పలకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మే చివరి నాటికే దక్షిణ భారతదేశంలో వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. మే 18 నుండి 25 మధ్య నైరుతి రుతుపవనాలు అండమాన్ మరియు నికోబార్ దీవుల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని అంచనాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో సాధారణం కంటే 30 నుండి 60 మి.మీ ఎక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయిని స్పష్టం చేశాయి. ఇక మే 25 నుండి జూన్ 1 మధ్య ఈ రుతుపవనాలు పశ్చిమ దిశగా కదిలి కేరళ తీరాన్ని, తమిళనాడులోని దక్షిణ జిల్లాలను తాకవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. రుతుపవనాల ప్రభావంతో అండమాన్ ఉత్తర ప్రాంతంలో ఒక ఉష్ణమండల వ్యవస్థ ఏర్పడే అవకాశం ఉందని.. దీని కారణంగా రుతుపవనాలు మరింత వేగంగా ముందుకు కదులుతాయని స్పష్టం చేసింది. గతేడాదిలో కూడా రుతుపవనాలు అంచనా వేసిన దానికంటే ముందే కేరళ తీరాన్ని తాకాయి. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి పునరావృతమైతే, మే 25 నాటికే రుతుపవనాలు భారత్‌లోకి ప్రవేశించవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే, ఎండలతో అల్లాడుతున్న కోట్లాది మంది ప్రజలకు ఉపశమనం లభించడమే కాకుండా, వ్యవసాయ పనులు కూడా త్వరగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది.



## కవిత టీఆర్ఎస్ పేరుకు ఈసీ అనుమతి ఇస్తుందా

హైదరాబాద్, ఏప్రిల్ 25:తెలంగాణ ప్రజల గుండెల్లో బలంగా నాటుకుపోయిన టీఆర్ఎస్ అనే పేరు ఇప్పుడు బీఆర్ఎస్ అధినాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేసే అంశంగా మారుతోంది. జాతీయ రాజకీయాల కోసం కేసీఆర్ తన పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చినా క్షేత్రస్థాయిలో తెలంగాణ అనే పదం లేకపోవడం ఒక లోటుగా మిగిలిపోయింది. అదే అవకాశంగా కల్వకుంట్ల కవిత టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీ ప్రకటన చేశారు. కవితపార్టీ పేరును ఎన్నికల సంఘం ఆమోదించదని బీఆర్ఎస్ నేతలు ఆశాభావంతో ఉన్నారు. అసలుకు..నకిలీకి చాలా తేడా ఉంటుందని బీఆర్ఎస్ సెటైర్లు వేస్తోంది. ఆ పార్టీ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి టీఆర్ఎస్ పేరును ఈసీ ఆమోదించదు కాబట్టి బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చెందాల్సినపనిలేదని అంటున్నారు. భారత ఎన్నికల సంఘం రికార్డుల ప్రకారం, ఒకసారి ఒక పార్టీ తన పేరును అధికారికంగా మార్చుకున్నప్పుడు, పాత పేరు ఫ్రీ పూల్ లోకి వెళ్తుంది. అంటే సాంకేతికంగా తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరు ప్రస్తుతం ఖాళీగానే ఉంది. అయితే, ఎన్నికల గుర్తుల రూల్స్ ప్రకారం, ఓటర్లను తప్పుదోవ పట్టించేలా ఉన్న పేర్లను కేటాయించకూడదని ఈసీకి విచక్షణాధికారం ఉంటుంది. దశాబ్దాల చరిత్ర ఉన్న టీఆర్ఎస్ పేరును వేరొకరికి ఇవ్వడం వల్ల ఓటర్లు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని బీఆర్ఎస్ గట్టిగా వాదించవచ్చు. కానీ ఇక్కడ కవిత నేరుగా తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరు పెట్టలేదు. తెలివిగా.. తెలంగాణ రాష్ట్ర సేన అని పెట్టారు. షార్ట్ కట్ పేర్లను ఈసీ పెద్దగా పట్టించుకోకపోవచ్చు.

**కవితకు పార్టీ పేరు అందకుండా కేసీఆర్ న్యాయపోరాటం ఖాయం**

తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ప్రజలు టీఆర్ఎస్ ను తమ సొంత ఇంటి పార్టీగా భావించారు. బీఆర్ఎస్‌గా మారిన తర్వాత, ఆ పార్టీకి ఉన్న ప్రాంతీయ బ్రాండ్ ఇమేజ్ కొంత మసకబారిందనేది కాదనలేని వాస్తవం. అందుకే టీఆర్ఎస్ పేరు కోసం కవిత ఈసీకి దరఖాస్తు చేసినప్పుడు, బీఆర్ఎస్ కచ్చితంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంది. ఈసీ అనుమతిస్తే ఢిల్లీ హైకోర్టు లేదా సుప్రీంకోర్టు వరకు వెళ్లే అవకాశం ఉంది. అయితే, ఈ న్యాయపోరాటం ఫలితం ఎలా ఉన్నా, ఆ ప్రక్రియలో జరిగే చర్చ ప్రజల్లోకి నెగటివ్ సంకేతాలను పంపుతుంది. తమ పాత పేరును కూడా కాపాడుకోలేకపోతున్నారా " అనే భావన ప్రజల్లో కలిగితే అది పార్టీ నైతిక బలాన్ని తగ్గిస్తుంది. బీఆర్ఎస్ ఈ చర్చను కొనసాగించాలా లేదా అన్నది వారు ఖరారు చేసుకునే వ్యూహాలను బట్టి ఉంటుంది.

**పేరు వెనుక ఉన్న పవర్ పాలిటిక్స్**

రాజకీయాల్లో గుర్తు కంటే పేరు కే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది, ముఖ్యంగా ప్రాంతీయ ఆకాంక్షలతో ముడిపడినప్పుడు. అందుకే బీఆర్ఎస్ ఇప్పుడు ఇరకాటంలో పడటం ఖాయం . టీఆర్ఎస్ అనేది కేవలం మూడు అక్షరాలు మాత్రమే కాదు.. అది తెలంగాణ రాజకీయాలను మలుపు తిప్పగల ఒక శక్తివంతమైన ఆయుధం. టీఆర్ఎస్ పేరు తిరిగి తెరపైకి రావడం అదీ కూడా కవిత వైపు నుంచి రావడం బీఆర్ఎస్‌కు అతిపెద్ద రాజకీయ ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది.

# పేటెంట్స్ కోసం ప్లానింగ్...

**హైదరాబాద్, ఏప్రిల్ 25:**శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థుల సృజనాత్మకతకు చట్టబద్ధమైన గుర్తింపునిచ్చేందుకు ఉస్మానియా , జేఎన్‌టీయూ (విశ్వవిద్యాలయాలు నడుం బిగించాయి. సాధారణంగా న్యాయశాస్త్ర విద్యార్థులకే పరిమితమైన 'మేధో హక్కుల పరిరక్షణ' అంశంపై ఇప్పుడు సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులకు కూడా ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నాయి. వినూత్న ఆవిష్కరణలు చేసే విద్యార్థులకు తమ పేటెంట్ హక్కులను ఎలా కాపాడుకోవాలో నేర్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ప్రతి ఏటా ఒక్కో విశ్వవిద్యాలయం నుండి కనీసం మూడు పేటెంట్లు, రెండు ట్రేడ్ మార్కు హక్కుల దరఖాస్తులు దాఖలు చేసేలా రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సాంకేతిక సహకారాన్ని అందిస్తోంది. ఇందుకోసం ఉస్మానియా యూనివర్సిటీలో 'ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్' కోర్సును అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులు తమ 3వ లేదా 4వ సెమిస్టర్లలో ఈ కోర్సును అభ్యసించడం ద్వారా పరిశోధనలు, సాఫ్ట్‌వేర్ కాపీరైట్స్ వంటి అంశాలపై పూర్తి అవగాహన పొందే అవకాశం ఉంది.

**ఉపాధి అవకాశాలు..**

ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి బహుళజాతి సంస్థల్లో అద్భుతమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ఐటీ సంస్థలకు కన్సల్టెంట్లుగా వ్యవహరిస్తూ సొంతంగానూ ఎదగవచ్చు. ఓయూలో న్యాయశాస్త్రంతో పాటు ఈ ప్రత్యేక కోర్సులు చదివిన విద్యార్థులు ఎంఎన్‌సీలలో ఏడాదికి రూ. 30 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు జీతాన్ని అందుకుంటున్నారు. యూపీకి చెందిన ముగ్గురు విద్యార్థులు నెలకు రూ. 8 లక్షల వేతనంతో సలహాదారులుగా నియమితులయ్యారు. ఎల్.ఎల్.ఎమ్ పూర్తి చేసిన ఇద్దరు విద్యార్థులు మధ్యప్రదేశ్‌లోని ఐటీ కంపెనీల్లో రూ. 26 లక్షల వార్షిక వేతనంతో కన్సల్టెంట్ కొలువులు సాధించారు. మొత్తానికి, విద్యార్థుల మేధస్సుకు చట్టపరమైన రక్షణ కల్పిస్తూనే, వారి భవిష్యత్తుకు ఈ కోర్సులు బంగారు బాటలు వేస్తున్నాయి.

# దోసకాయతో కొత్త రుచులు.. ఆరోగ్యానికి ఆరోగ్యం, రుచికి రుచి!



వేసవి కాలంలో దోసకాయ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. నీటి శాతం ఎక్కువగా ఉండే ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అలాగే బరువు తగ్గడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, చర్మ ఆరోగ్యాన్ని పెంచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. తక్కువ కేలరీలు, ఎక్కువ పోషకాలు ఉండటం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. అలాంటి దోసకాయతో చేసే కొన్ని వంటకాల గురించి ఈ రోజు తెలుసుకుందాం...

రోటి పచ్చడి

**కావాల్సిన పదార్థాలు :** దోసకాయలు -- అరకేజీ, పల్లీలు -- పావుకప్పు, పచ్చిమిర్చి -- పదిహేను, టమాటాలు -- మూడు, చింతపండు  చిన్న నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు -- ఎనిమిది, ఉప్పు -- రుచికి సరిపడా, ఉల్లిగడ్డ -- ఒకటి, కొత్తిమీర తరుగు -- కొద్దిగా, జీలకర్ర  టీస్పూన్

**తయారీ విధానం:** దోసకాయను చెక్కు తీసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. అలాగే పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ ముక్కలుగా తరుక్కొని పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేయండి. పల్లీలు వేసి దోరగా వేపి పక్కన పెట్టుకోండి. అదే పాన్‌లో పచ్చిమిర్చిలు, రుచికి సరిపడా ఉప్పు వేసి కాసేపు వేపుకోండి. తర్వాత టమాటా ముక్కలు, చింతపండు వేసి వేపుకోండి. ఇప్పుడు రోటిలో జీలకర్ర, వెల్లుల్లిరెబ్బలు, పల్లీలు ఇలా ఒకదాని తర్వాత ఒకటి వేసి మెత్తగా దంచుకోండి. చివరగా పచ్చిమిర్చి, టమాటా కూడా వేసి దంచుకోండి. ఇందులోనే దోసకాయ, ఉల్లిగడ్డ ముక్కలు వేసి కచ్చాపచ్చాగా దంచుకోండి. చివరగా కాస్త కొతిమీర కూడా వేసుకోండి. ఆయిల్ వేడిచేసుకొని ఆవాలు, జీలకర్ర, శనగపప్పు, మినప్పప్పు, కరివేపాకుతో పాటు ఎండుమిర్చిని తుంపి వేసుకొని పచ్చడి తాలింపు వేసుకుంటే చాలు. రుచికరమైన 'దోసకాయ రోటి పచ్చడి' రెడీ!





**దోసకాయ తోటకూర కర్రీ**

కావాల్సిన పదార్థాలు: తోటకూర -- ఆరు కట్టలు(చిన్న), దోసకాయలు -- 600 గ్రాములు, నూనె -- ఐదారు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు -- 10 నుంచి 12, ఎండుమిర్చి -- నాలుగు, ఉల్లిగడ్డ -- రెండు(మీడియం సైజ్‌వి), పసుపు -- కొద్దిగా, ఉప్పు -- రుచికి తగినంత, టమాటాలు -- మూడు, కారం -- రెండు టీస్పూన్లు, ధనియాల పొడి -- రెండు టీస్పూన్లు, కొత్తిమీర తరుగు -- కొద్దిగా.

తయారీ విధానం: ముందుగా కాస్త లేతగా ఉండే తాజా తోటకూరను కాడల నుంచి వేరు చేసుకొని ఒక గిన్నెలో వేసుకోవాలి. ఆపై ఒకటికి రెండు సార్లు శుభ్రంగా కడిగి సన్నగా తరుక్కొని పక్కనుంచాలి. అలాగే దోసకాయలను చెక్కు తీసుకొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. దోసకాయలు ఎక్కువగా ఉండి తోటకూర కాస్త తక్కువగా ఉండే కర్రీ మంచి రుచికరంగా వస్తుంది. ఆయిల్ వేడయ్యాక తాలింపు గింజలు(ఆవాలు, జీలకర్ర, శనగపప్పు, మినపప్పు) వేసి ఆవాలు చిటపటమనేవరకు వేయించుకోవాలి. అందులో కచ్చాపచ్చాగా దంచిన వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి తుంపలు వేసి పచ్చివాసన పోయేంత వరకు వేయించాలి. తర్వాత ఉల్లిగడ్డ ముక్కలు వేసి అవి మెత్తబడే వరకు వేయించుకోవాలి. అందులోనే పసుపు, రుచికి తగినంత ఉప్పు వేసుకోవాలి. ఉల్లిగడ్డ సగం వరకు వేగిన తర్వాత కరివేపాకు వేయాలి. ఉల్లిగడ్డ కాస్త మెత్తబడ్డాక టమాటా ముక్కలు, దోసకాయ ముక్కలు, తోటకూర తరుగుని కూడా వేసి ఒకసారి బాగా కలపాలి. తర్వాత మూతపెట్టి లో ఫ్లేమ్‌లో మధ్యమధ్యలో కలుపుతూ అన్నీ చక్కగా మగ్గేంత వరకు పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. దోసకాయ ముక్కలు మగ్గాయనుకున్నాక తోటకూరను గరిటెతో మాష్ చేస్తున్నట్లు కలుపుకోవాలి. తర్వాత రుచిని బట్టి తగినంత కారం, ధనియాల పొడి వేసుకొని బాగా కలపాలి. మూతపెట్టి మరో రెండు నిమిషాల పాటు సన్నని సెగ మీద మగ్గించుకొని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసుకొని కలిపి దింపేసుకుంటే చాలు. అంతే కమ్మని రుచితో నోరూరించే 'దోసకాయ తోటకూర కర్రీ' రెడీ అయిపోతుంది!

**దోసకాయ ఆవకాయ**

**కావలసిన పదార్థాలు:** దోసకాయ ముక్కలు -- కప్పు, కారం -- మూడు నాలుగు టేబుల్ స్పూన్లు, ఆవ పొడి -- రెండు మూడు టేబుల్ స్పూన్లు, ఉప్పు -- తగినంత, నూనె -- తగినంత, వెల్లుల్లి రెబ్బలు -- పది నుండి పదిహేను, నిమ్మరసం -- కొద్దిగా (కావాలంటే).

తయారీ విధానం: దోసకాయను శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా కోసి తడి లేకుండా చూసుకోవాలి. ఒక గిన్నెలో ముక్కలు, కారం, ఉప్పు, ఆవ పొడి, వెల్లుల్లి వేసి కలపాలి. నూనె కాచి, చల్లారిన తర్వాత పచ్చడిలో పోసి బాగా కలపాలి. చివరగా నిమ్మరసం పిండుకుంటే రుచి మరింత పెరుగుతుంది. దీనిని గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేసుకోవచ్చు.

**దోసకాయ పూర్ణం**

**కావల్సిన పదార్థాలు:** చిన్న దోసకాయలు -- అరకేజీ, చింతపండు, వేయించిన వేరుశనగ గుళ్లు, నువ్వులు, ధనియాలు, ఎండు మిర్చి, కొబ్బరి, ఉప్పు కలిపి పొడి చేసుకోవాలి.

తయారు చేసే విధానం: దోసకాయలు తీసుకొని వాటికి నాలుగు వైపులా గాట్లు పెట్టుకోవాలి (గుత్తి వంకాయలాగా). పైన చెప్పిన మసాలాలన్నీ పొడి చేసి పెట్టుకోవాలి. ఈ మసాలా పొడిని దోసకాయల గాట్లలో కూరి, నూనెలో తాలింపు వేసి, పూర్ణం నింపిన దోసకాయలను ఉడికించాలి. చివరగా కొద్దిగా చింతపండు రసం లేదా బెల్లం జోడిస్తే రుచి అద్భుతంగా ఉంటుంది. దీనిని అన్నం, చపాతీతో పాటు తింటే ఎంతో రుచిగా ఉంటుంది.

# కుండను ఇలా ఉపయోగిస్తే.. ఇక తిరుగుండదు!



ఎండలు మండిపోతున్నాయి. ఎండల్లో చల్లని నీరు తాగడానికి చాలామంది కుండలు వాడుతుంటారు. ఫ్రిజ్ నీళ్ల కంటే కుండ నీళ్లు ఆరోగ్యానికి మంచివి. అయితే కుండను సరిగ్గా నిర్వహించుకోకపోతే అనారోగ్యాల బారిన పడే ప్రమాదముంది. అందుకే కుండను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో తప్పక తెలుసుకోవాలి.నిర్మాణపరంగా కుండ సన్నని రంధ్రాలతో తయారుచేసి ఉంటుంది. ఈ రంధ్రాలే ఎండ వేడి నుండి నీళ్లను చల్లగా ఉంచుతాయి. అయితే ఈ నీళ్లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. కొత్త కుండను వాడేవాళ్లు ముందుగా దాన్ని నీళ్లల్లో నానబెట్టాలి. ఒక రోజంతా అలాగే ఉంచాలి. ఇలా చేస్తే మట్టి వాసన కూడా రాదు. నానబెట్టిన కుండను ఏదేని డిష్‌వాష్ స్క్రబర్‌తో శుభ్రంగా తోమాలి. ఆ తరువాత ఎండలో పెట్టాలి.

**ప్రతి రోజూ ..**

చాలామంది చేసే తప్పు ఏంటంటే కుండను ప్రతి రోజూ శుభ్రం చేయరు. అందులోనే మళ్లీ మళ్లీ నీళ్లు నింపుతుం టారు. ఇలా చేయడం వల్ల ఎండ వేడికి ఆ నీళ్లల్లో బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. దుమ్ము, ధూళి కణాలు కూడా చేరతాయి. ఇలాంటి కుండలో నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి ప్రతిరోజూ కుండను శుభ్రం చేయాలి.

**సబ్బుతో వద్దు ..**

కుండను సబ్బు, సర్ఫు లాంటి డిటర్జెంట్లతో శుభ్రం చేయకూడదు. కుండలో ఉండే రంధ్రాల్లో వీటి అవశేషాలు అలానే ఉండిపోయి నీళ్ల రుచి మారిపోతుంది. అలా కాకుండా సహజసిద్ధంగా శుభ్రం చేసుకోవాలి. ఉప్పు, బేకింగ్ సోడాతో శుభ్రం చేయడం వల్ల బ్యాక్టీరియా నశిస్తుంది. అలాగే నెలకు ఒకసారి వెనిగర్‌తో శుభ్రం చేసుకోవాలి.

# రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు



శరీరంలో నిజంగా ఏం జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది ఇది కేవలం ఆకలి తగ్గడానికే సహాయపడుతుందని భావిస్తారు. కానీ శరీరంలో జరిగే మార్పులు అంతకంటే చాలా పెద్దవిగా ఉంటాయి. । రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే శరీరంలో నిజంగా ఏం జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది ఇది కేవలం ఆకలి తగ్గడానికే సహాయపడుతుందని భావిస్తారు. కానీ శరీరంలో జరిగే మార్పులు అంతకంటే చాలా పెద్దవిగా ఉంటాయి. నిద్రకు ముందు పొట్టకు సరైన విశ్రాంతి ఇచ్చినప్పుడు, శరీరం జీర్ణక్రియపై కాకుండా రిపేర్ (పునరుద్ధరణ) పనులపై దృష్టి పెడుతుంది. దీని వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) రిథమ్ నుంచి నిద్ర ప్యాటర్న్ వరకు అనేక మార్పులు జరుగుతాయి. రాత్రిపూట త్వరగా తినడం వల్ల శరీరంలో జరిగే మార్పుల గురించి వైద్యులు వివరిస్తున్నారు. మొదటగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా పని చేస్తూనే ఉంటుంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, రాత్రి భోజనం ఆలస్యంగా చేయడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది, ఆమ్లత్వం (ఆసిడిటీ) పెరుగుతుంది.త్వరగా భోజనంసులభంగా బరువు తగ్గవచ్చు..అయితే త్వరగాఆ భోజనం చేస్తే గట్ ఒక నియమిత రిథమ్‌కి అలవాటు పడుతుంది. దీంతో ఉబ్బరం, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే నిద్ర నాణ్యత సహజంగా మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యాక్టివ్‌గా పనిచేయాల్సి వస్తుంది. హార్ట్ రేట్, శరీర ఉష్ణోగ్రత పెరుగుతాయి. దీంతో నిద్రపోవడం కష్టమవుతుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ స్లీప్ మెడిసిన్ ప్రకారం, నిద్రకు ముందు భోజనానికి కనీసం 2-3 గంటలు వ్యవధి ఉండాలి. దీని వల్ల రాత్రి మధ్యలో లేవడం తగ్గుతుంది. మూడు నెలల్లో ఇది సహజ నిద్ర చక్రాన్ని బలోపేతం చేస్తుంది.అదే విధంగా ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల గ్రెలిన్, లెప్టిన్ అనే ఆకలి నియంత్రణ హార్మోన్లు అసమతుల్యం అవుతాయి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ అధ్యయనం ప్రకారం, రాత్రి ఆలస్యంగా తినడం వల్ల మరుసటి రోజు ఎక్కువ ఆకలి వేస్తుంది. అయితే రాత్రిపూట త్వరగా తింటే హార్మోన్లు మళ్లీ సహజ స్థితికి వస్తాయి, అనవసరంగా తినాలనిపించడం తగ్గుతుంది. అంతేకాకుండా బరువు, మెటబాలిజం మెరుగవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల అదనపు కాలరీలు శరీరంలో చేరుతాయి.రాత్రిపూట అలవాట్లుడయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు..రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి, శరీరం నిల్వ ఉన్న ఎనర్జీని సరిగ్గా వినియోగించుకోవడం మొదలుపెడుతుంది. కొందరికి ప్రత్యేకంగా డైట్ చేయకపోయినా క్రమంగా బరువు తగ్గడం కనిపిస్తుంది. అలాగే గట్ మైక్రోబయోమ్ (మంచి బ్యాక్టీరియా) మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తింటే గట్‌లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. రాత్రి విరామం ఇవ్వడం వల్ల ఈ బ్యాక్టీరియా పునరుద్ధరణకు సమయం దొరుకుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గడం, ఇమ్యూనిటీ బలపడడం జరుగుతుంది. మల విసర్జన క్రమబద్ధంగా మారుతుంది. వీటితో పాటు ఆసిడ్ రిఫ్లక్స్ తగ్గుతుంది. రాత్రి తిన్న వెంటనే పడుకోవడం వల్ల గుండెల్లో మంట (ఆసిడ్ రిఫ్లక్స్) ఎక్కువగా ఉంటుంది. అయితే త్వరగా భోజనం చేస్తే జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గి ఈ సమస్యలు క్రమంగా తగ్గుతాయి. అయితే రాత్రి భోజనం త్వరగా చేయడం వల్ల లాభాలు చాలా త్వరగా ప్రారంభమై క్రమంగా పెరుగుతాయి. చిన్న అలవాటు మార్పు కూడా శరీర ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపగలదని నిపుణులు తెలియజేస్తున్నారు.

# బిజినెస్

## సింగిల్ చార్జింగ్‌తో 792 కిలోమీటర్లు

**న్యూఢిల్లీ :** జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్...దేశీయ మార్కెట్‌కు మరో ఈవీని పరిచయం చేసింది. సింగిల్ చార్జింగ్‌తో 762 కిలోమీటర్లు ప్రయాణించనున్న ఈ సరికొత్త ఈవీని సీ-క్లాస్ వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు ఎలక్ట్రిక్ మోటర్స్‌తో తయారైన ఈ వాహనంలో 360




కిలోవాట్ల బ్యాటరీ కలిగివున్నది. అలాగే కేవలం 3.9 సెకండ్లలో 97 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 750 కిలోమీటర్లకు పైగా ప్రయాణించనున్నదని కంపెనీ వర్గాలు వెల్లడించారు.బీఎండబ్ల్యూ ఐ3 సింగిల్ చార్జింగ్‌తో 900 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. దీని తర్వాత అత్యధిక మైలేజీ ఇచ్చే కారు ఇదే కావడం విశేషం. దేశవ్యాప్తంగా లగ్జరీ ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ నయా ఈవీని తీసుకొచ్చినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ధర వివరాలు వెల్లడించలేదు.

## నెస్లే ఇండియా లాభం రూ.1,110 కోట్లు




దిల్లీ: ఎఫ్ఎంసీజీ దిగ్గజం నెస్లే ఇండియా, గత ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చిలో రూ.1,110.9 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.873.46 కోట్లతో పోలిస్తే ఇది 27.18% అధికం. ఉత్పత్తుల విక్రయాల ఆదాయం 23.42% పెరిగి రూ.6,723.75 కోట్లకు చేరింది. కార్యకలాపాల ఆదాయం 5,503.88 కోట్ల నుంచి రూ.6,747.79 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు 21% పెరిగి రూ.5,217.48 కోట్లకు చేరాయి. మొత్తం ఆదాయం (ఇతర ఆదాయంతో కలిపి) 22.73% పెరిగి రూ.6,766.24 కోట్లకు చేరింది. దేశీయ విక్రయాలు 23.11% పెరిగి రూ.6,445.07 కోట్లకు చేరాయి. 'అత్యధికంగా దేశీయ విక్రయాలు నమోదు కావడంతో రెండంకెల వృద్ధి నమోదైంది. పరిమాణ పరంగానూ రెండంకెల వృద్ధి సాధించాం. ప్రకటన వ్యయాలు 50 శాతానికి పైగా పెరిగాయి. ఆరోగ్యకర ఎబిటా మార్జిన్ (26.3%) నమోదైంద'ని నెస్లే ఇండియా ఎండీ మనీశ్ తివారీ వెల్లడించారు. ఎగుమతుల ఆదాయం 31% పెరిగి 278.68 కోట్లకు చేరింది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి నెస్లే ఇండియా నికర లాభం 9% పెరిగి రూ.3,499.08 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం 14.46% పెరిగి రూ.23,194.95 కోట్లకు చేరింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరుకు 500% (రూ.5) తుది డివిడెండ్ చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

# రిటైర్మెంట్ ప్లానింగ్‌లో భారతీయుల వెనుకడుగు

## - ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్టడీ 5.0 వెల్లడి

వైజాగ్ ఏప్రిల్ , 2026: రిటైర్మెంట్ ప్లానింగ్ అవసరం తెలిసినా, దానిని ఆచరణలో పెట్టడంలో భారతీయులు వెనుకబడి ఉన్నారని ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్టడీ (ఐఆర్ఐఎస్) 5.0 అధ్యయనం వెల్లడించింది. ద్రవ్యోల్బణం, ఆరోగ్య ఖర్చుల పెరుగుదల, ఆర్థిక ప్రణాళిక లోపంతో భవిష్యత్తు భద్రతపై ఆందోళన పెరుగుతుంది. భారతీయ ఉద్యోగి 'నడిచే ఎన్సైక్లోపీడియా'లాగా ఉన్నాడు. కానీ రిటైర్మెంట్ సిద్ధత మాత్రం బలహీనంగా ఉంది. యాప్‌ల ద్వారా పెట్టుబడులు పెట్టడం, గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్‌పై చర్చించడం మనకు సులభమే. కానీ ముప్పై సంవత్సరాల తర్వాతి భవిష్యత్తును ఊహించాలంటే ఒక మానసిక మబ్బు కమ్ముకుంటుంది. రిటైర్మెంట్ ప్లానింగ్ అవసరమని ఒప్పుకుంటూ, ఆచరణలో మాత్రం దానిని 'తక్షణ అవసరం కాని విలాసం'గా చూస్తున్నాం. దీన్ని తగ్గించడం ఇప్పుడు కేవలం ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదు, మన వ్యక్తిగత గౌరవానికి కూడా అవసరం. భారతీయ కుటుంబాల్లో చాలా మంది 'ఆప్టిమిజం బైయాస్'కు లోనవుతుంటారు. అంటే అన్నీ బాగానే జరిగిపోతాయి. భవిష్యత్తులో ఒక పెద్ద ఆదాయం వస్తుంది అన్న నమ్మకం. ఈ కారణంగా భవిష్యత్తు కోసం దాచాల్సిన డబ్బును, ప్రస్తుత అవసరాల కోసం అనగా పెళ్లిళ్లు, పిల్లల విదేశీ విద్య కోసం మళ్లిస్తుంటారు. ఈ అధ్యయనం ప్రకారం.. ఇంకా చాలా మంది భారతీయులు 'డిపెండెన్సీ బైయాస్' తో జీవిస్తున్నారు. వృద్ధాప్యంలో పిల్లలే తమకు ఆధారం అవుతారని భావిస్తున్నారు. కానీ నగరీకరణ, అణు కుటుంబాల పెరుగుదలతో ఈ సంప్రదాయ బంధం క్రమంగా తగ్గుతోంది. దీనికి తోడు 'ఇనాక్షన్ బైయాస్' దూరంగా ఉన్న లక్ష్యాలపై చర్య తీసుకోవడాన్ని వాయిదా వేయడం, మనం సరైన సమయం కోసం ఎదురు చూస్తూ చివరకు ప్రారంభించకపోవడానికి దారితీస్తుంది. ఆర్థిక అవగాహన ఉన్నా, అది ఇంకా భావోద్వేగ చర్యగా మారలేదు. 'అన్యుటీ' అనే పదాన్ని ఒక ఫైనాన్షియల్ ప్రొడక్ట్‌గా మాత్రమే చూస్తున్నాం, కానీ అది భవిష్యత్తులో మనకు జీవనాధారం అవుతుందని అనుభూతి చెందడం లేదు.




ఈ గ్యాప్‌ను తగ్గించాలి. ఈరోజు రూ.50,000తో సరిపడే ఖర్చు, 20--30 సంవత్సరాల తర్వాత అదే స్థాయి జీవనశైలికి రూ.2--3 లక్షలు కావాల్సి రావచ్చు. అంటే, మనం దాచిన డబ్బు పెరగకపోతే, మన జీవన ప్రమాణం పడిపోవడం ఖాయం. అవగాహన ఉండటం సరిపోదు, చర్య అవసరం. రిటైర్మెంట్ ప్లానింగ్‌ను తరువాత చూసుకుందాం అనే భావన నుంచి ఇప్పుడే ప్రారంభిద్దాం అనే నిర్ణయానికి మార్చాలి.చిన్న మొత్తంతో అయినా, నిరంతర పెట్టుబడులు, క్రమశిక్షణ, దీర్ఘకాల దృష్టి ఇవే మన భవిష్యత్తును సురక్షితం చేస్తాయి. ఈరోజు మీ కుటుంబానికి అవసరమైన నెలవారీ ఖర్చులు, ఇంటి నిర్వహణ, కిరాణా, ఇంధనం, యుటిలిటీలు రూ.50,000 ఉంటే, ద్రవ్యోల్బణం (సగటు 6 శాతం)తో భవిష్యత్తులో ఇది భారీగా పెరుగుతుంది. పది సంవత్సరాల్లో అదే జీవనశైలి కోసం సుమారు రూ.89,500 అవసరం. 20 సంవత్సరాల్లో ఇది రూ.1,60,000 వరకు పెరుగుతుంది. 30 సంవత్సరాల్లో నెలకు దాదాపు రూ.2,87,000 అవసరం అవుతుంది. ఇప్పటి స్థాయిలో జీవించాలంటే, భవిష్యత్తులో మూడు రెట్లు ఎక్కువ ఖర్చు అవుతుంది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ రిటైర్మెంట్ ఇండెక్స్ స్కోర్ 46కి పెరిగినా, ఫైనాన్షియల్ విభాగం ఇంకా వెనుకబడింది. చాలా మంది సేవింగ్స్ చేస్తున్నారు, కానీ 20--30 సంవత్సరాల ద్రవ్యోల్బణ ప్రభావాన్ని ఎదుర్కొనేంతగా సేవ్ చేయడం లేదు. ఒక ముఖ్యమైన విషయం 'హెల్త్ ప్రిపేర్‌నెస్ ఇండెక్స్' పెరుగుదల. ఇప్పుడు రిటైర్మెంట్ ప్లానింగ్ అంటే కేవలం ఆదాయం భర్తీ కాదు, ఆరోగ్య గౌరవం కూడా. భారతదేశంలో ఆరోగ్య ఖర్చులు సాధారణ ద్రవ్యోల్బణం కంటే దాదాపు రెండింతలు వేగంగా పెరుగుతున్నాయి. అందువల్ల, ఆర్థిక స్వావలంబన లేకపోతే వృద్ధాప్యంలో కుటుంబంపై భారంగా మారే ప్రమాదం ఉంది. టైర్ 2, టైర్ 3 నగరాల్లో కూడా సంయుక్త కుటుంబ వ్యవస్థ తగ్గిపోతోంది. కాబట్టి సెల్ఫ్ రిలయన్స్ ఇప్పుడు ఒక ఎంపిక కాదు, అవసరం. 70 వయసులో ఒక మెడికల్ ఎమర్జెన్సీ వచ్చినప్పుడు, వెంటనే ఉపయోగపడేది లిక్విడ్ మనీ మాత్రమే, పాత భూమి లేదా ఆస్తి కాదు. మన భారతీయుల సంప్రదాయం ప్రకారం బంగారం, ఖాళీ భూమి వంటి మీద ఎక్కువగా పెట్టుబడి పెడతారు.దీంతో చాలామంది రిటైర్డ్ వ్యక్తులు ఆస్తులు ఎక్కువ -- నగదు తక్కువ పరిస్థితిలో ఉంటారు. బంగారం ముక్కలో చిన్న భాగాన్ని వెంటనే అమ్మలేం. భూమిని కొంత భాగంగా విక్రయించడం కష్టం. కానీ నెలవారీ ఖర్చులు మాత్రం ఆగవు

ఇదే లిక్విడిటీ ట్రాప్. భారతీయుల రిటైర్మెంట్ సేవింగ్స్‌లో చాలా భాగం రెగ్యులర్ క్యాష్ ఫ్లో ఇవ్వని పద్ధతుల్లోనే ఉంది. రిటైర్మెంట్ తర్వాత నెలకు ఎంత ఆదాయం అవసరమో ఇప్పుడే లెక్కించండి.

## మళ్లీ అగాధంలో రూపాయి

## డాలర్‌తో 32 పైసలు పతనమై రూ.93.48లకు..

**ముంబయి :** అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ వెలవెల పోతోంది. మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ 32 పైసలు క్షీణించి 93.48 వద్ద ముగిసింది. పశ్చిమాసియా శాంతి చర్చల పురోగతిపై నెలకొన్న అనిశ్చితి వల్ల ముడిచమురు ధరలు మళ్లీ పెరగడం. అదే సమయంలో అమెరికా కరెన్సీ బలంగా కొనసాగుతుండటం రూపాయిపై ఒత్తిడి పెంచిందని ఫారెక్స్ వర్గాలు తెలిపాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసినప్పటికీ అవి రూపాయిని ఆదుకోలేకపోయాయని పేర్కొన్నాయి. వీటితో పాటు నాన్‌డెలివరబుల్ ఫార్వర్డ్ (ఎన్‌డీఎఫ్) మార్కెట్లలో స్పెక్యులేటివ్ బెట్టింగ్‌లపై ఉన్న ఆంక్షలను సడలిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తీసుకున్న తాజా నిర్ణయం కూడా భారత కరెన్సీపై కొంత ప్రభావం చూపిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మూడో రోజూ మార్కెట్లకు లాభాలు..అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల ఆశావహ సంకేతాలు, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గొచ్చనే అంచనాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ భారీ లాభాలను సాధించాయి. మంగళవారం బీఎస్ఈ సెన్సెక్స్ 753.03 పాయింట్లు పెరిగి 79,273కు చేరుకుంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 211.75 పాయింట్ల లాభంతో 24,576 స్థాయి వద్ద ముగిసింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ రంగాల షేర్లు రాణించడంతో ఇంట్రాడేలో



సెన్సెక్స్ 79,367 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి షేర్లు అధిక లాభాలను నమోదు చేశాయి. మరోవైపు రిలయన్స్, టైటాన్, ఎన్‌టీపీసీ వంటి స్టాక్స్ అధిక నష్టాలను మూటగట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 94.70 డాలర్ల వద్ద, బంగారం ధర 4781 డాలర్ల వద్ద నమోదయ్యాయి.నిఫ్టీ 27వేల ఎగువకు చేరొచ్చు : పిఎల్ క్యాపిటల్‌గత మూడు నెలల్లో నిఫ్టీ 6.6 శాతం పతనాన్ని చవిచూసినప్పటికీ.. 2026-28 ఆర్థిక సంవత్సరాల మధ్య ఏడాది సగటు ఆదాయాలు 15 శాతం వృద్ధిని నమోదు చేసే అవకాశం ఉందని పిఎల్ క్యాపిటల్ అంచనా వేసింది. నిఫ్టీ భవిష్యత్ లక్ష్యాన్ని 27,080 పాయింట్లుగా పిఎల్ క్యాపిటల్ తన తాజా నివేదికలో అంచనా వేసింది. "ప్రపంచ అనిశ్చితులు, చమురు ధరల పెరుగుదల స్వల్పకాలిక సవాళ్లను విసురుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు, పారిశ్రామిక ఉత్పత్తి వంటి దేశీయ అంశాలు మార్కెట్ స్థిరత్వానికి తోడ్పడతాయి" అని ఆ సంస్థ ఇన్స్‌ట్యూషనల్ ఈక్విటీస్ కోహెడ్ అమ్నిష్ అగర్వాల్ పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్‌కు షాకిచ్చిన ఐసీసీ!

బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) షాకిచ్చింది. న్యూజిలాండ్‌తో రెండో వన్డేలో నిర్ణీత సమయంలో బౌలింగ్ కోటా పూర్తి చేయనందున.. మ్యాచ్ ఫీజులో కోత విధించింది. మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు న్యూజిలాండ్ బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా ఏప్రిల్ 17న తొలి వన్డే జరుగగా కివీస్ గెలుపొందింది.

### 198 పరుగులకు ఆలౌట్

ఈ క్రమంలో సోమవారం రెండో వన్డే జరుగగా బంగ్లాదేశ్ జయభేరి మోగించింది. యువ పేసర్ నహీద్ రాణా (5/32) కెరీర్ అత్యుత్తమ గణాంకాలతో చెలరేగి బంగ్లాకు విజయం అందించాడు. అంతర్జాతీయ స్థాయిలో అంతగా అనుభవం లేని ఆటగాళ్లతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ మొదట బ్యాటింగ్ చేసి.. 48.4 ఓవర్లలో 198 పరుగులకు ఆలౌటైంది.

### చెలరేగిన నహీద్

ఓపెనర్ నిక్ కెల్లీ (102 బంతుల్లో 83; 14 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకోగా... తక్కినవాళ్లంతా విఫలమయ్యారు. కెప్టెన్ టామ్ లాథమ్ (14), హెన్రీ నికోల్స్ (13), విల్ యంగ్ (2), మొహమ్మద్ అబ్బాస్ (19), డీన్ ఫోక్స్ క్రాఫ్ట్ (15), క్లార్క్‌సన్ (6) ఒకరి వెంట ఒకరు పెవిలియన్‌కు చేరారు.

### తన్జిద్, షంటో హాఫ్ సెంచరీలు

బంగ్లా బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' నహీద్ ఐదు వికెట్లతో సత్తా చాటాడు. మిగిలిన వారిలో షరీఫుల్ ఇస్లామ్ 2 వికెట్లు తీశాడు. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 35.3 ఓవర్లలో 4 వికెట్లకు 199 పరుగులు చేసింది. తన్జిద్ హసన్ (58 బంతుల్లో 76; 10 ఫోర్లు, 4 సిక్స్‌లు), నజ్ముల్ హసన్




షంటో (71 బంతుల్లో 50; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో రాణించారు. సైఫ్ హసన్ (8), సౌమ్య సర్కార్ (8), లిటన్ దాస్ (7) విఫలమైనా... లక్ష్యం చిన్నది కావడంతో బంగ్లాదేశ్‌కు ఎక్కువ ఇబ్బంది కాలేదు. న్యూజిలాండ్ బౌలర్లలో జైడన్ లెనాక్స్ 2 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ గెలుపొందింది.

### ఫీజులో 10 శాతం కోత

అయితే, న్యూజిలాండ్‌తో రెండో వన్డేలో స్లో ఓవర్ రేటు మెయింటెన్ చేసినందున ఐసీసీ బంగ్లాకు షాకిచ్చింది. బంగ్లా జట్టు మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. నిర్ణీత సమయంలో బౌలింగ్ కోటా పూర్తి చేయనుందన ఈ మేరకు శిక్ష వేసింది. కాగా బంగ్లాదేశ్- న్యూజిలాండ్ మధ్య నిర్ణయాత్మక ఆఖరి వన్డే గురువారం జరగనుంది. చట్టోగ్రామ్ ఇందుకు వేదిక.

## సన్‌రైజర్స్‌కు వరంలా మారిన సాకిబ్ హుస్సేన్

ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అనూహ్యంగా పుంజుకుంది. ఆరంభ మ్యాచ్‌ల్లో తడబడినా, ఆతర్వాత హ్యాట్రిక్ విజయాలు సాధించి, పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. ఎస్ఆర్‌హెచ్ జోరు చూస్తేంటే ఈ సీజన్ టైటిల్ గెలవడం ఖాయంగా కనిపిస్తుంది. సీజన్ ప్రారంభంలో బౌలింగ్‌లో చాలా ఇబ్బంది పడిన ఈ జట్టు యువ పేసర్ సాకిబ్ హుస్సేన్ రాకతో ఒక్కసారిగా టైటిల్ ఫేవరెట్‌గా మారిపోయింది. సాకిబ్ తొలి మ్యాచ్‌లోనే అబ్బురపరిచే ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో సాకిబ్ 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి ఏకంగా నాలుగు వికెట్లు తీశాడు. అనంతరం సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లోనూ సాకిబ్ సత్తా చాటాడు. 4 ఓవర్లలో 32 పరుగులిచ్చి ఓ వికెట్ తీశాడు. తాజాగా (ఏప్రిల్ 21) ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సాకిబ్ మరోసారి జూలు విదిల్చాడు. 4 ఓవర్లలో 29 పరుగులు మాత్రమే ఇచ్చి ఓ వికెట్ తీశాడు. రైట్ ఆర్మ్ ఫాస్ట్ మీడియం బౌలింగ్



చేసే 21 ఏళ్ల సకీబ్ అద్భుత ప్రదర్శనలతో దూసుకుపోతూ ఎస్ఆర్‌హెచ్ పాలిట వరంలా మారాడు. అతను ఇప్పటివరకు ఆడిన 3 మ్యాచ్‌ల్లో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడమే కాకుండా 6 వికెట్లు తీసి సన్‌రైజర్స్ గెలుపుయాత్రలో ప్రధాన భాగమయ్యాడు. సాకిబ్ ఆడిన 3 మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ గెలిచింది. అలాగే సాకిబ్ 3 మ్యాచ్‌లు ఆడినా ఒక్క సిక్సర్ కూడా ఇవ్వలేదు. ఇదే అతన్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. సకీబ్ ఇప్పటివరకు వేసిన 72 బంతుల్లో కేవలం 85 పరుగులు మాత్రమే ఇచ్చి అత్యంత పిసినారి బౌలర్‌గా పేరు తెచ్చుకున్నాడు. మొత్తంగా సకీబ్ రాక సన్‌రైజర్స్ ఫేట్‌ను మార్చేసింది. ఇతను ఇదే జోరును కొనసాగిస్తే, ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌ను టైటిల్ గెలవకుండా ఆపడం కష్టం. సకీబ్‌కు మరో యువ పేసర్ ప్రఫుల్ హింగే కూడా తోడయ్యాడు.

# స్పోర్ట్స్

## ఐసీసీలో కీలక పదవికి వాసీమ్ ఖాన్ రాజీనామా..

## పదవీకాలం ముగియకుండానే ఎందుకు..?



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ సీఈవో వాసిమ్ ఖాన్ ఐసీసీ కీలక పదవి నుంచి వైదొలిగారు. ఐసీసీలో జనరల్ మేనేజర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. నాలుగేళ్లపాటు ఆ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన తాజాగా ఆ పదవిని వీడారు. 2022లో జెఫ్ అల్లార్డైస్ నుంచి వాసీమ్ ఖాన్ బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు 2019 నుంచి మూడేళ్లపాటు ఆయన పీసీబీ సీఈవోగా పనిచేశారు. అయితే ఇప్పుడు ఐసీసీ జనరల్ మేనేజర్ పదవి నుంచి వైదొలిగినా.. జూన్ నెలాఖరులో ఖాన్ మరో పదవీ బాధ్యతలను తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. గత రెండేళ్లుగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. వివిధ కారణాలతో అత్యున్నత స్థాయిలో ఉండే వ్యక్తులు తమ పదవులను వీడుతున్నారు. అల్లార్డైస్‌తోపాటు యాంటీ కరప్షన్ యూనిట్‌కు చెందిన క్రిస్ టెట్లీ (ఈవెంట్స్ హెడ్), అలెక్స్ మార్షల్ తమ పదవులకు రాజీనామా చేశారు. వారి స్థానంలో గౌరవ్ సక్సేనా, ఆండ్రూ వచ్చి చేరారు. ఇప్పుడు వాసిమ్‌ఖాన్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. పాక్ క్రికెట్ బోర్డులో కీలక బాధ్యతలు చేపట్టిన వాసీమ్ ఇంగ్లండ్‌లో జన్మించడం గమనార్హం. అక్కడే తన క్రికెట్ కెరీర్‌ను మొదలుపెట్టాడు. వాసీం ఖాన్1995 నుంచి 2001 వరకు ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో, 1998 నుంచి 2002 వరకు లిస్ట్-ఎ మ్యాచ్‌ల్లో ఆడాడు. 1995లో వార్విక్‌షైర్ కౌంటీ టైటిల్ గెలుచుకున్న జట్టులో అతను సభ్యుడిగా ఉన్నారు. పాకిస్థాన్ మూలాలు ఉన్నప్పటికీ, అతను పాక్ జట్టు తరఫున ఒక్క మ్యాచూ ఆడలేదు. కానీ పీసీబీకి సీఈవోగా పనిచేయడం గమనార్హం. ఐసీసీ జనరల్ మేనేజర్ గా గత నాలుగేళ్లుగా సేవలందిస్తున్న వాసిమ్ ఖాన్, తాజాగా తన పదవి నుంచి తప్పుకున్నారు.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI :**TEL TEL / 2023/ 84132